చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం
22.04.2025
సంపుటి : 15 సంచిక: 223
పేజీలు: 8 వెల: రూ.5
ఎడిటర్ : సిరిగాద ప్రసాద్



## ఇప్పటికే మాపై విమర్శలు: సుప్రీం కోర్టు

ముర్షిదాబాద్ అల్లర్ల నేపథ్యంలో బెంగాల్లో పరిస్థితిపై రాష్ట్రపతి ఆర్టికల్ 355 కింద నివేదిక కోరాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం పరిశీలించనుంది. కాబోయే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషన్ ఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు సోమవారం న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఈ అంశాన్ని తీసుకొచ్చారు. 2022లో బెంగాల్లో ఎన్నికల అనంతరం జరిగిన అల్లర్లకు సంబంధించి తన పిటిషన్ మంగళవారం విచారణకు వస్తోందని గుర్తు చేశారు. తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో హిందువులపై దాడులు జరిగాయని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కేంద్ర పారా మిలిటరీ బలగాలను రంగంలోకి దించాలని, ముగ్గురు పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులతో ఈ హింసపై దర్యాప్తు జరిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముర్షిదాబాద్ అలర్లపై ఆర్టికల్ 355 కింద నివేదిక తెప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ స్పందిస్తూ, "ఇప్పుడు మమ్మల్ని మీ బాధ్యత మీరు నిర్వర్తించాలంటూ రాష్ట్రపతికి రిట్ ఆఫ్ మాండమస్ జారీ చేయమంటారా? ఇప్పటికే మేం కార్యనిర్వహణ అధికారాల్లోకి చొరబడుతున్నామని విమర్శలు వస్తున్నాయి" అని ప్రస్తావించారు. తమిళనాడు గవర్నర్ నిలిపేసిన బిల్లులన్నీ ఆమోదం పొందినట్లేనని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకొని జస్టిస్ గవాయ్ ఈ విధంగా స్పందించారని భావిస్తున్నారు.



# కొత్త ప్రపంచాన్ని నిర్మిద్దాం

- సీఎం రేవంత్‌రెడ్డి
- తెలంగాణకు రండి.. ప్రపంచానికి విస్తరించండి
- మీ పెట్టుబడులకు మా రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోండి
- మాది సులభతర పారిశ్రామిక విధానం
- సర్క్యులర్ ఎకానమీ కేంద్రంగా 'ఫ్యూచర్ సిటీ'
- మారుబెనీ సంస్థతో కలిసి పారిశ్రామిక పార్కు
- అంతర్జాతీయ ఎగుమతుల కోసం 'డ్రై పోర్ట్'ను ఏర్పాటు చేస్తున్నాం
- జపాన్ పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి
- ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో-2025లో సమావేశం
- తొలిసారిగా తెలంగాణ పెవిలియన్ ఏర్పాటు

**చట్టం, హైదరాబాద్:** ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ, ఒసాకా, ప్రపంచం కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 'తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయి. హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి. కలిసి పనిచేద్దాం.. నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం..'అంటూ జపాన్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. జపాన్ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పోలో పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. తెలంగాణలో వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం వివరించారు. 'ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉంది.



తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందాం. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దాం. మా ప్రభుత్వం స్థిరమైన, సులభతర పారిశ్రామిక విధానాన్ని అనుసరిస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయి..'అని సీఎం చెప్పారు.

### బయో, ఐటీ రంగాల్లో గుర్తింపు: శ్రీధర్‌బాబు

**ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎల్రక్టానిక్స్, టెక్స్‌టైల్ పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ నగరం ఆధారపడుతుందని పేర్కొన్నారు. జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్)తో పాటు రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నామని, ఆర్ఆర్ఆర్‌కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)కు మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందని మంత్రి తెలిపారు. నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ చెప్పారు.**

### తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా పెవిలియన్

**ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఒసాకా ఎక్స్‌పో'లో తెలంగాణ తన ప్రత్యేకపెవిలియన్‌ను ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి..మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సోమవారం దీనిని ప్రారంభించారు. ప్రతి ఐదేళ్లకో మారు ఒసాకా ఎక్స్‌పో నిర్వహిస్తారు. అయితే ఈ ఎక్స్‌పోలో భారతదేశం నుంచి పాల్గొన్న తొలిరాష్ట్రం తెలంగాణ కావడం విశేషం. కిటాక్యుషు నుంచి సీఎం బృందం ఒసాకా చేరుకుంది.**



## కోరి తెచ్చుకున్న తెలంగాణలో కొందరికే ఉద్యోగాలు

- యువతకు ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**చట్టం, మధిర:** కోరి, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొందరు రాజకీయ నాయకులకే ఉద్యోగాలు దక్కాయి తప్ప.. గత పదేళ్లలో నిరుద్యోగులకు లాభం జరగలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందుకోసం తొలుత పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, జాబ్ కేలెండర్‌ను విడుదల చేయగా.. తొలి ఏడాది లోనే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేసి, మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు చేస్తున్నామని చెప్పారు. రెండో దశలో బహుళ జాతి సంస్థలను రాష్ట్రానికి రప్పించి, లక్షలాది యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా కృషి జరుగుతోందని వివరించారు. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దావోస్‌లో పర్యటించి రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోవడమే కాక ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్నారని తెలిపారు.

– మిగతా 8వ పేజీలో..



## 'వారివల్ల జర్నలిజం వ్యవస్థకే చెడ్డ పేరు'

**చట్టం, రాజన్న సిరిసిల్ల:** బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ చానళ్ల వల్ల మొత్తం జర్నలిజం వ్యవస్థకే చెడ్డపేరు వస్తోందన్నారు. ఈరోజు (సోమవారం) వేములవాడలో పర్యటించిన బండి సంజయ్ మాట్లాడారు. 'సమాజ మార్పుకు కృషి చేసే యూట్యూబ్ చానళ్లను ప్రోత్సహించి, బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. త్వరలో ఈ విషయంపై సీఎంకు లేఖ రాస్తా. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దుర్భరం. కాంగ్రెస్ పాలనో జర్నలిస్టుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లయ్యింది. బీజేపీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకుంటాం. వేములవాడ ఆలయ అభివృద్ధికి ఈ ఏడాది నిధులు తీసుకొస్తా. కరీంనగర్ అభివృద్ధికి మొండి పట్టుదలతో పని చేస్తున్నా. సైనిక్ స్కూల్ ఏర్పాటుకు యత్నిస్తున్నా' అని బండి సంజయ్ తెలిపారు.

## ఇద్దరు పిల్లలతో వాగులో దూకిన తల్లి ఇద్దరు పిల్లలు మృతి

- తల్లిని రక్షించిన స్థానికులు
- భర్త చనిపోవడంతో కుటుంబ పోషణ భారమై
- ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య కు పాల్పడిన మమత



**చట్టం, తూప్రాన్ :** శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామానికి చెందిన వద్దేపల్లి మమత ఇద్దరు పిల్లలు పూజిత (7), తేజస్విని(5)లను సోమవారం ఉదయం తూప్రాన్ పట్టణ శివారులోని ప్రో ఆగ్రో సీడ్స్ కంపెనీ వద్ద గల హాల్దివాగు లోని చెక్ డ్యాం లో దూకి ఆత్మహత్య కు పాల్పడింది. ఇది గమనించిన స్థానికులు ఆమెను బయటకు లాగగా పిల్లలు గల్లంతయ్యారు. మమత భర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లలతో తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది. సమాచారం అందుకున్న పోలీసులు తూప్రాన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ, ఎస్ఐ శివానందం ఆధ్వర్యంలో గాలింపు చేపట్టారు. ఇద్దరు పిల్లల శవాలను వెలికి తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. బ్రతుకు భారమై ఇద్దరు పిల్లలతో తల్లి వాగులో దూకి ఆత్మహత్య కు పాల్పడింది. మాసాయిపేటకి చెందిన వద్దేపల్లి మమత తన ఇద్దరు పిల్లలు పూజిత (7), తేజస్విని (5)తో కలిసి వాగులో దూకింది. అది గమనించిన స్థానికులు ఆమెను బయటికి లాగగా ఇద్దరు పిల్లలు మాత్రం మృత్యువాత పడ్డారు. మమత భర్త చనిపోవడంతో ఇద్దరి పిల్లలతో కలిసి శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలోనీ తల్లి ఇంటివద్దే ఉంటుంది. ఈ రోజు ఉదయం తన పిన తల్లి కూరగాయలు వంట ఖర్చు విషయంలో గొడవ పడగా మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరి పిల్లల శవాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

## మజ్లిస్ చేతిలో కీలు బొమ్మలు

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు సూపర్ బాస్ అసద్
- మజ్లిస్‌కు బీఆర్ఎస్ మద్దతు సిగ్గుచేటు
- మతోన్మాద పార్టీతో రాహుల్ దోస్తీ
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**చట్టం, హైదరాబాద్:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ చేతిలో కీలు బొమ్మలని, ఆ రెండు పార్టీలకు సూపర్ బాస్ మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అని కేంద్ర మంత్రి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మజ్లిస్ మోచేతి నీళ్లు తాగుతున్నాయని ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన మజ్లిస్‌కు హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్ మద్దతివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. బుధవారం ఎమ్మెల్సీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి.. పార్టీ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పచ్చి మతోన్మాద మజ్లిస్‌తో స్నేహం చేస్తున్న రాహుల్‌గాంధీ ఏ మొహం పెట్టుకుని సెక్యులర్ అంటున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఇప్పటికే మజ్లిస్‌కు హైదరాబాద్‌ను అప్పగించాయని.. భవిష్యత్తులో తెలంగాణను సైతం అప్పగించడానికి వెనకాడబోవన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలో మజ్లిస్‌ను గెలిపించాలని అంతర్గతంగా నిర్ణయించుకున్న బీఆర్ఎస్.. ఆ విషయాన్ని బహిరంగంగా ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. ఓట్లు ఉన్నా ఎందుకు పోటీ చేయడం లేదని.. ఓటింగ్‌కు వెళ్లొద్దని కార్పొరేటర్లను ఎందుకు బెదిరిస్తున్నారని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికలో తాము విజయం సాధిస్తామని.. తమ అభ్యర్థి గౌతంరావు ఇతర పార్టీల ఓటర్లను ప్రజాస్వామ్య మార్గంలో కలిసి, మద్దతు కోరారని తెలిపారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయకపోవడం సిగ్గుచేటు**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ చేయకపోవడం సిగ్గుచేటని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. ఆ రెండు పార్టీలు మజ్లిస్‌కు అంతర్గతంగా మద్దతు ఇవ్వడమంటే పాముకు పాలుపోసి పెంచినట్లేనని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వేయవద్దని పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు.

– మిగతా 8వ పేజీలో..

## ఇందూరులో వ్యవసాయ వర్సిటీ!

- జపాన్ పర్యటన నుంచి సీఎం రాగానే నిర్ణయం.. అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు పెడతాం
- మార్చి 31 వరకు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేశాం
- మిగిలిన వారికి త్వరలో వేస్తాం : తుమ్మల
- ప్రాణహిత-చేవెళ్ల ప్యాకేజీల పెండింగ్ పనులు ప్రారంభిస్తాం: ఉత్తమ్
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 90 సీట్లు: పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- నిజామాబాద్‌లో రైతుమహోత్సవ కార్యక్రమం ప్రారంభం




**చట్టం, నిజామాబాద్:** రైతు సంక్షేమంలో తెలంగాణకు సాటి మరో రాష్ట్రం రాష్ట్రం లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసిన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణేనని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా రూ..33వేల కోట్ల మేర రుణమాఫీ చేశామని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం కోసం మార్చి 31 వరకు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని.. కొందరు రైతుల ఖాతాల్లో జమ చేయలేకపోయామని, త్వరలో వారి ఖాతాల్లోనూ వేస్తామని చెప్పారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పూడికతీసేందుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని, దీనిపై.. జపాన్ పర్యటన నుంచి సీఎం తిరిగి రాగానే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో మూడు రోజుల పాటు జరగనున్న రైతు మహోత్సవం కార్యక్రమాన్ని సోమవారం మిగతా మంత్రులు ఉత్తమ్, జూపల్లి.. పీసీసీ చీఫ్ మహేశ్ కుమర్ గౌడ్‌తో కలిసి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి.. మిగతా అన్ని పథకాలనూ నిలిపివేసిందన్నారు. ఆ ప్రభుత్వ హయాంలో సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను అందించలేదని.. వాటిని తాము పునరుద్ధరించామని చెప్పారు. వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారాన్ని అందిస్తామని తెలిపారు. అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉత్తమ్ మాట్లాడుతూ ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును ఆనాడు నిర్మించి ఉంటే.. నిజామాబాద్ జిల్లా రైతులకు ఎంతో మేలు జరిగి ఉండేదన్నారు. గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లు అప్పుతెచ్చి కాళేశ్వరం నిర్మించినా.. ఉపయోగం లేకుండా పోయిందదన్నారు. మిగతా రాష్ట్రాలకన్నా అత్యధిక ధాన్యం ఉత్పత్తి మన రాష్ట్రంలోనే జరిగిందని, గత రెండు సీజన్‌లో 2.85కోట్ల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు సాధించామని చెప్పారు. ప్రాణహితచేవెళ్ల ప్యాకేజీల పెండింగ్ పనులను త్వరలోనే మొదలు పెడతామన్నారు. దేశంలో మరకెక్కడా లేని విధంగా రాష్ట్రంలో 80శాతం మందికి సన్నరకం బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.

– మిగతా 8వ పేజీలో..

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## సంపాదకీయం

### ఆత్మావలోకనం అవసరం

విశ్వసనీయతను కాపాడుకునే విషయంలో, విలువలు పాటించే అంశంలో పట్టింపు ఉన్నట్టు కనబడకపోతే వ్యక్తులైనా, వ్యవస్థలైనా విమర్శలపాలు కాకతప్పదు. తన రిటైర్మెంట్‌కు ఒక రోజు ముందు సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్నికల సంఘం(ఈసీ) చీఫ్ రాజీవ్ కుమార్ తమపై వస్తున్న విమర్శలకూ, ఆరోపణలకూ ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్నికల్లో ఓడిన వారు ఫలితాలను జీర్ణించుకోలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నది ఆయన అభిప్రాయం. దీనికి మూలం ఎక్కడుందో, తామెంత వరకూ బాధ్యులో ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకునివుంటే సమస్య మొత్తం ఆయనకే అర్థమయ్యేది. ఈసీకి ఇప్పటికీ ఏదోమేర విశ్వసనీయత ఉందంటే అది మాజీ సీఈసీ టీఎన్ శేషన్ పెట్టిన భిక్ష. అంతకుముందు ఈసీ ఉనికి పెద్దగా తెలిసేది కాదు. అది రాజ్యాంగ సంస్థ అనీ, దానికి విస్తృతాధికారాలు ఉంటాయనీ ఎవరూ అనుకోలేదు. శేషన్ తీరు నియంతను పోలివుంటుందని, తానే సర్వంసహాధికారినన్నట్టు ప్రవర్తిస్తారని ఆరోపణలొచ్చిన మాట వాస్తవమే అయినా ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించటంలో, అవసరమైతే ఎన్నికలను రద్దు చేయటం వంటి కఠిన చర్యలకు వెనకాడకపోవటంలో ఆయనకెవరూ సాటిరారు. అనంతరం వచ్చిన సీఈసీల్లో అతి కొద్దిమంది మాత్రమే శేషన్ దరిదాపుల్లోకొచ్చే ప్రయత్నం చేశారు. గత కొన్నేళ్లుగా అసలు ఆ ఊసే లేకుండా కాలక్షేపం చేసినవారే అధికం. శేషన్ నెలకొల్పిన ప్రమాణాలను అందుకోకపోతే పోయారు... కనీసం ఆ సంస్థ ఔన్నత్యాన్ని దిగజార్చకపోతే బాగుండునని కోరు కోవటం కూడా అత్యాశేనన్న చందంగా పరిస్థితి మారింది. దాని స్వతంత్రత, తటస్థత, విశ్వస నీయత ప్రశ్నార్థకమయ్యే రోజులొచ్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించటానికి రాజ్యాంగం సృష్టించిన సంస్థ ఈసీ. అది తనకు ఎదురయ్యే అనుభవాలతో తన అధికారాలను పునర్నిర్వచించుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తే, దానిద్వారా రాజ్యాంగం ఆశించిన ఉద్దేశాలు నెరవేరేవి. ఈసీ ఏక సభ్య సంఘంగా మొదలై త్రిసభ్య సంఘమైంది. కానీ ఉన్న అధికారాలనే సక్రమంగా వినియోగించుకోలేని అశక్తతకు లోబడుతుండటం చేదు వాస్తవం. రాజ్యాంగం ఈసీకి స్వతంత్ర ప్రతిపత్తి ఇచ్చినా దాన్ని వినియోగించుకోవటంలో ఆసక్తి కనబరుస్తున్న దాఖలా లేదు. పార్టీలను నమోదు చేసుకునే అధికారం 1951 నాటి ప్రజాప్రాతినిధ్య చట్టం ఈసీకి ఇస్తోంది. ఆ నమోదును రద్దు చేసే లేదా ఆ పార్టీనే రద్దుచేసే అధికారం మాత్రం లేదు. మరింత స్వతంత్రంగా, మరింత దృఢ సంకల్పంతో వ్యవహరించమని వేర్వేరు తీర్పుల్లో సుప్రీంకోర్టు చేసిన సూచనలకు అనుగుణంగా ఈసీ వ్యవహరించివుంటే పరిస్థితి వేరేలా ఉండేదేమో! గెలిచిన పార్టీలకు ఆరోపణలు చేసే అవసరం తలెత్తదు. అంతటి త్యాగధనులు కూడా ఎవరూ లేరు. కానీ మాజీ సీఈసీ ఎస్‌వై ఖురేషీ చేసిన ఆరోపణల మాటేమిటి? వాటినీ కొట్టిపారేస్తారా? కనీసం ఆయన వ్యాఖ్యలపైన స్పందించలేని అచేతన స్థితికి ఈసీ చేరుకోవటాన్ని రాజీవ్ ఏరకంగా సమర్థించుకోగలరు? రోజులు గడిస్తే తప్పులు సమసిపోతాయా? ఇంత అమాయకత్వాన్ని నటిస్తున్న రాజీవ్ నిరుడు మేలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల తంతుపై వచ్చిన విమర్శలకు ఈ ఎనిమిది నెలల్లో ఒక్కసారైనా జవాబిచ్చారా? పోలింగ్ జరిగినరోజు రాత్రి 8 గంటలకు వోటింగ్ శాతాన్ని 68.12 అని ప్రకటించి, మరో మూడు గంటలు గడిచాక దాన్ని ఏకంగా 76.50 శాతమని చెప్పటం, మరో నాలుగు రోజులకు మళ్లీ గొంతు సవరించుకుని 80.66గా మార్చటంలోని మర్మమేమిటి? ఈ పెంపు ఏకంగా 12.5 శాతం. దాన్ని అంకెల్లోకి మారిస్తే 49 లక్షలు! ఈ మాయా జాలం ఏమిటో, కొత్తగా పుట్టుకొచ్చిన ఈ 49 లక్షలమంది కథాకమామీషు ఏమిటో చెప్పాల్సిన బాధ్యత ఆయనకు ఉండనవసరం లేదా? తమకై తాము ప్రజలను అయోమయంలోకి నెట్టి, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసి రాజకీయపక్షాలపై బండరాళ్లు వేయటం ఏ రకమైన నీతి? మహారాష్ట్ర ఎన్నికలు సైతం ఈ బాణీలోనే సాగాయి. పోలింగ్ ముగిసిన సాయంత్రం 58.2 శాతం (6,30,85,732) మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారని చెప్పిన ఎన్నికల సంఘమే రాత్రికల్లా 65.02 శాతమని మార్చింది. కౌంటింగ్‌కు ముందు అది కాస్తా 66.05 శాతానికి పెరిగింది. అంటే వోటింగ్‌లో 7.83 శాతం పెరుగుదల. అంకెల్లో చూస్తే స్థూలంగా 76 లక్షలు. ఇలాంటి దుఃస్థితి అఘోరించినప్పుడు సందేహాలు రావా? ఆరోపణలు వెల్లువెత్తవా? రాజీవ్ మీడియా సమావేశం రోజునే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీలతో కూడిన కమిటీ కొత్త ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసింది. ఇది సరికాదంటూ విపక్ష నేత రాహుల్‌గాంధీ అసమ్మతి నోట్ అందజేశారు. ఇలా వివాదాస్పద ఎంపికలోనే సమస్యకు బీజం ఉంటుందని, అటుపై ఈసీ నడతను నిశితంగా పరిశీలించటం మొదలవుతుందని రాజీవ్ గుర్తిస్తే మంచిది. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతున్నదని ఖురేషీ విమర్శిస్తే ఇదే రాజీవ్ నొచ్చుకుని 'ఎంతమంది సీఈసీలు ప్రవర్తనా నియమావళికి సంబంధించిన ఫిర్యాదులు అందుకున్నారో, వాటి ఆధారంగా ఎందరిపై చర్య తీసుకున్నారో మేం ఆరా తీశాం' అని గంభీరంగా ప్రకటించారు. అదేమిటో బయటపెట్టాలని ఖురేషీ సవాలు చేస్తే ఈ ఆరేళ్లుగా మౌనమే సమాధానమైంది. ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించటం లేదని చెప్పటానికి ఇది చాలదా?

## ఈ నెల 27 న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



**చట్టం, నిజాంసాగర్:** తెలంగాణ మోడల్ స్కూళ్ళలో సీట్ల భర్తకి ఈ నెల 27న నిర్వహించే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు తమ హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలని నిజాంసాగర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కార్తిక సంధ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. https: // telanganams. cgg.gov.in/వెబ్ సైట్ నుండి హల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అని పేర్కొన్నారు.6 వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 27న ఉదయం 10గం.నుండి మధ్యాహ్నం 12 గం.వరకు. అదే రోజు మ. 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 7 నుండి 10వ తరగతుల్లో ప్రవేశాలకు పరీక్ష జరగనుందని తెలియజేశారు.

## అగ్నివీర్ ఫలితాలలో మెరిసిన ఎల్లారెడ్డి యువకుడు



**చట్టం, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలం సోమరేగడి తండాకు చెందిన దేవ్ సోత్ పూల్ సింగ్ ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. ఆదివారం విడుదల చేసిన అగ్నివీర్ ఫలితాలలో పూల్ సింగ్ ఎంపికయ్యాడు. నిరుపేద కుటుంబం సంగ్య నాయక్, జీరి భాయి కుమారుడు వ్యవసాయం కుటుంబంలో పుట్టాడు. రోజు కూలీ పని చేస్తూ. పట్టుదల్తో ఆర్మీ ఉద్యోగం సాధించాడు. యువకుడికి సోమర్యగాడి తండా పెద్దలు, స్మార్ట్ యూత్ అధ్యక్షులు విట్టల్ నాయక్, మాలోత్ గణేష్ నాయక్, నగేష్ నాయక్ పలువురు అభినందించారు.

## ఎండిన వడ్లకు నిప్పు



**చట్టం, మోస్రా /చందూర్ :** నిజామాబాద్ జిల్లా చందూర్ మండల్ శివారులోని ఎండిన వడ్లు కాలిపోవటం జరిగింది. వరి కోసిన పొలానికి నిప్పు పెట్టగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన మంటలు చెలరేగి వడ్ల కుప్ప కు అంటుకున్నాయి. దీంతో రైతులు చాకచక్యంగా మంటలు అర్పేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతు సిబ్బంది అస్తవ్యస్త నిర్వాహణ, సీరియల్ ప్రకారం కాంట పెట్టకపోవటం, నత్తనడకన కొనుగోళ్లు జరుగుతున్నాయి. అధికారులు సరిగ్గా పర్యవేక్షించకపోవటం ఇవన్నీ రైతు పాలిట శాపంగా మారిందని ఆయన ఆవేదన తెలిపారు. ఇప్పటికి అయినా అధికారులు స్పందించి ఐకేపీ ద్వారా 2వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి త్వరగా వడ్లను కొనుగోలు చేసేవిదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## ఏకరూప దుస్తుల బట్ట సామాగ్రి అందజేత



**చట్టం, ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సోమవారం రోజు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి గాను ఏకరూప దుస్తుల తయారీ కోసం బట్ట సామాగ్రిని మండల ప్రత్యేక అధికారుల సూచనల మేరకు ఆర్మూర్ మునిసిపల్ కమిషనర్ రాజు, ఎండిఓ సాయిరాంల చేతుల మీదుగా మెప్మా, ఐకెపి సిబ్బందికి మొత్తం 52 పాఠశాలలకు గాను 4907 మీటర్లు బట్ట సామాగ్రిని అందించడం జరిగిందని ఎంఇఓ పింజ రాజ గంగారం తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే లోపు విద్యార్థులకు సకాలంలో దుస్తులు అందించాలని అధికారులు మెప్మా, ఐకేపీ ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా కోఆర్డినేటర్ ఉదయశ్రీ, ఐకెపి ఎపిఎం గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తు జరిగేనా.. వాస్తవాలు తెలిసేనా?

- **డంపింగ్ యార్డ్ అగ్నిప్రమాదం వెనుక మర్మమేంటో?**



**చట్టం, బోధన్ :** ఏప్రిల్ 19, 2025, రాత్రి 2:30 గంటల సమయంలో బోధన్ డంపింగ్ యార్డ్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఇది ఒక సాధారణ అగ్నిప్రమాదం మాత్రమేనా? లేక కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగాన్ని దాచేందుకు రాచబండపై ముసుగు వేయాలనే కుట్రనా? అన్నదే ఇప్పుడు ప్రశ్నగా మారింది. ఇటీవల హైదరాబాద్ సిడిఎంఏ ఆఫీస్ నుండి బోధన్ మున్సిపాలిటీకి రూ.70 లక్షల నిధులు విడుదలయ్యాయి. ఈ నిధులు బయో మైనింగ్ ప్రాజెక్ట్ కోసం అనుమతించబడినవి. తగిన విధంగా చెత్తను వేరు చేసి పునర్వినియోగపరచాల్సిన ప్రక్రియకు ఇది వినియోగించాల్సి ఉంది. అయితే, వ్యవస్థలోలకంగా, ఏఈ లేదా సీనియర్ ఇన్‌స్పెక్టర్ లేకుండానే బిల్లులు కాంట్రాక్టర్ సూపర్వైజర్ సంతకాలపై ఆమోదించబడ్డాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. టెక్నికల్ పరిశీలనలో, డంపింగ్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిసిటీ మీటర్ వినియోగాన్ని పరిశీలిస్తే అసలు ఎంత చెత్తను ప్రాసెస్ చేశారు అన్నది స్పష్టమవుతుంది. ఏప్రిల్ 4న పౌరులు ఆర్.టి.ఐ దాఖలు చేసి — నిధుల రాక, వినియోగం, రిజిస్టర్లు, బిల్లింగ్ వివరాలపై ప్రశ్నలు వేశారు. చట్ట ప్రకారం 30 రోజుల్లో సమాధానం ఇవ్వాలి. కానీ ఆ సమయానికే ఏప్రిల్ 19న మంటలు అంటుకోవడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. కమిషనర్ స్పందనలో, ఔషధాల లేదా కెమికల్ బాటిళ్ల వలన గ్యాస్ ఉత్పత్తి కావడం వల్లే మంటల ఘటన జరిగి ఉండవచ్చని తెలిపారు. కానీ ప్రజల అభిప్రాయం ప్రకారం, మీటర్ రీడింగులు, యంత్రాల స్థితి, బిల్లుల కాపీలు పరిశీలిస్తే అసలు నిజం బయటపడుతుంది. బాధ్యులను శిక్షించకపోతే, ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం తగ్గిపోవడం తథ్యం. అంతేకాక ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ ప్రతిష్ట కూడా ప్రమాదంలో పడే అవకాశముంది.

## రైతు లేనిదే రాజ్యం లేదు : అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** గిరిరాజ్ కళాశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ రైతు మహోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరావు లతో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు కావాల్సిన పరికరాలు, ఉత్పత్తులు, సీడ్, ఫర్టిలైజర్ స్టాల్స్, వ్యవసాయ, ఉద్యానవన శాఖలతోపాటు సెరికల్చర్, ఆయిల్ ఫెడ్ , అనుబంధ శాఖల స్టాల్స్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులకు నూతన సాంకేతిక విధానాలతో, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతు మహోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు. రైతు లేనిదే దేశం లేదని అలాంటి రైతన్నల పట్ల చిన్నచూపు చూడొద్దని అన్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు కేంద్రం పసల్ బీమా యోజన కింద ఇస్తున్న నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయాలనీ సూచించారు. రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయాలనీ అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 500 బోనస్ అన్ని పంటలకు వర్తింప చేయాలని సూచించారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 12 వేలు సకాలంలో అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంలో యువ రైతులను ప్రోత్సాహించే విదంగా సబ్సిడీ సౌకర్యాలు అందించి, నూతన సాంకేతిక సేంద్రియ వ్యవసాయం అందించే విదంగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.

## ఆన్‌లైన్ సెంటర్లే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడ్డ మురళి

- **ప్రధాన నిందుతుడు, సహకరించిన నలుగురు నిందితులు అరెస్ట్**
- **వివరాలు వెల్లడించిన ఎస్పీ మహేష్ బిగితే**



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మహారాష్ట్ర భివండి కి చెందిన దాసరి మురళి అనే వ్యక్తి భివండిలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపిస్తూ వచ్చిన డబ్బుతో జీవనం కోసాగించేవాడని, విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి ఎలాగైనా సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని భివండికి చెందిన తన స్నేహితులు అయిన విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అనే వ్యక్తులతో కలసి ఒక ముఠాగా ఏర్పడి మురళి అనే ఆన్‌లైన్ సెంటర్ లను లక్ష్యంగా చేసుకొని మొదటగా ఆన్‌లైన్ సెంటర్ వ్యక్తులకు కాల్ చేసి తనని తను ఒక ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిగా పరిచయం చేసుకుని నాకు రోజు వారిగా నాకు ఆన్‌లైన్ లావాదేవీలు ఎక్కువగా ఉంటాయి నేను మా వారితో నగదు డబ్బులు పంపిస్తాను నాకు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయాలని నమ్మించి విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ ల అకౌంట్ లోకి వెళ్లేలా ప్రణాళిక చేసుకొని వారి అకౌంట్ లోకి వచ్చిన నగదును ఐదుగురు పంచుకుంటూ మోసాలకు పాల్పడ్డారని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే తెలిపారు. దేశవ్యాప్తంగా దాసరి మురళిపై ఎన్సిఆర్పిలో 38 ఫిర్యాదులు నమోదయ్యాయని, సుమారు 45లక్షలకు మోసాలకు పాల్పడినట్టు పేర్కొన్నారు. అందులో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారంలో గల ఒక ఆన్‌లైన్ సెంటర్ ను, సిరిసిల్లలో గల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను లక్ష్యంగా చేసుకొని దాసరి మురళి అనే నిందుతుడు వారిని మోసం చేశారన్నారు. అట్టి యజమానులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా వేములవాడ పట్టణ పోలీస్‌లు కేసు నమోదు చేసి స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారాన్నారు. సాంకేతికత ఆధారంగా నాలుగురు వ్యక్తులు విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. పరారీలో ఉన్న దాసరి మురళి అనే వ్యక్తి కోసం వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ రమేష్ సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్లు ఇమ్రాన్, షమీ ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా కోరుట్ల వద్ద అరెస్ట్ చేశారని ఎస్పీ తెలిపారు.

## మే 20న సార్వత్రిక సమ్మె, గ్రామీణ హర్తాల్

- **బీకేయంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ మే20న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మె, గ్రామీణ హర్థాల్ ను జయప్రదం చేయాలని ఢిల్లీలో జరిగిన జాతీయ వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం నిర్ణయించినట్లు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలియచేశారు. సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే విధానాన్ని మోడీ ప్రభుత్వం విడనాడాలని, కంపెనీల యజమానులకు ఉపయోగపడే నాలుగు లేబర్కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మానుకొని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులసంక్షేమం, భద్రత కోసం కేంద్ర చట్టాన్నిరూపొందించాలని, ఉపాధి పనులకు రెండున్నర లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ పెంచి 200రోజులు పనులు కలిగించి రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని, ఉపాధి పనులను పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, ప్రభుత్వ భూముల పేదలకు పంచాలని, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు గృహ నిర్మాణం చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం చేసి ఆహార భద్రత కలిగించాలని, రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని, వ్యవసాయ పంటలకు కనీసమద్దతు ధర ఇవ్వాలని, ఎరువులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ధరలకు అందించాలని, కౌలు రైతులకు చట్ట బద్ధ హక్కులు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హామీలు అమలు జరపాలని మొదలైన డిమాండ్ల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై సమర శంఖం పూరించేందుకు జరుగుతున్న సార్వత్రిక సమ్మె, గ్రామీణ హర్థాల్ జయప్రదం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి




- **సీడీపీఓ శబానా బేగం**
- **వెలిజర్లలో ఘనంగా పోషణ పక్షం వేడుకలు**

చట్టం, షాద్ నగర్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని సీడీపీవో శబ్దానా బేగం అన్నారు. ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెలిజర్ల అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై చిన్నపిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ... పౌష్టికాహారం ద్వారా శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయన్నారు.పౌష్టికాహారం తీసుకోవటం వలన రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుందన్నారు. కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయని తెలిపారు. కండరాలను నిర్మించ డానికి ప్రోటీన్లు సహాయపడతానని, అందు వలన ప్రోటీన్లు ఉండే ఆహారాన్ని తీసుకో వాలని సూచించారు. పోషకాలు లేని ఆహార పదార్థాలు తీసుకుంటే అనేక సమస్యలు వస్తాయని వివరించారు. ఈ పోషకార వారోత్సవాలు ఈనెల 8వ నుంచి 22వ తేదీ వరకు ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ ఉమా దేవి, సుజాత, ఆశ కార్యకర్త మోరియా రాణి, అనూష, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు ఇమాన్యుల్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి



**చట్టం, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలం మత్తమాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డా. శరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు తమ పేర్లను నమోదు చేసుకొని, వైద్య సేవలను పొందాలని డా. శరత్ సూచించారు. డెలివరీ అయ్యేంతవరకు క్రమం తప్పకుండా మందులు వాడాలని, వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ప్రతి గర్భిణి స్త్రీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులను చేయించుకోవాలని సూచించారు. గర్భవతులు ఆకుకూరలు, పాలు, గుడ్లు తదితర మంచి పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అప్పుడే తల్లితో పాటు కడుపులో ఉన్న బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, పిల్లలు, గర్భవతుల పట్ల కుటుంబ సభ్యులు జాగ్రత్త ఉండాలని తెలిపారు. గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా డా. శరత్ పేర్కొన్నారు. పలువురు గర్భిణీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చట్టం, బోధన్ :** బోధన్ మండలం ఎరాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో 1992-93 సంవత్సరంలో 7వ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు సోమవారం వారి క్లాస్ మెంట్ చంద్రకాంత్ రెడ్డి నివాస గృహంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మరిచిపోలేని సన్నివేశాలను నెమరు వేసుకున్నారు. ఉద్యోగరీత్యా, వివాహాలు చేసుకుని దూర ప్రాంతాలలో సైతం స్థిరపడినప్పటికీ తన చిన్ననాటి తరగతిలో చదువును అభ్యసించిన సన్నివేశాలు,చిలిపి చేష్టలు చేసుకున్న సందర్భాలను తెలియపరచుకొని సంతోషకరమైన వాతావరణాన్ని నెలకొల్పారు.33 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఒక దగ్గరికి చేరుకొని ఆత్మీయతను పంచుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎవరు ఏ స్థాయిలో స్థిరపడినప్పటికీ ఒకరికి ఒకరం సోదరా భావంతో ఉంటూ సహాయ సహకారాలు చేసుకుంటూ తోడునీడగా ఉందామన్న సంకల్పం వారి ఆత్మీయతలో కళ్ళకు కట్టింది.వారి చిన్ననాటి జ్ఞాపకాలు అందరినీ మైమరిపించాయి. ఈ కార్యక్రమంలో ఎరాజ్ పల్లి ఏడవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లకీ సేవ



**చట్టం, ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్దుల గుట్టపై సోమవారం రోజు అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి నవనాథ సిద్దేశ్వరునికి పంచామృతలతో విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపైగల దత్తాత్రేయ స్వామి, దుర్గామాత, అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి, ఎల్లమ్మ తల్లి ఆలయాలలో పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీశ్రీశ్రీ నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో రామాలయం నుండి కోనేరు వరకు భక్తి పాటలు నిత్యలు చేస్తూ స్వామివారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం నేటి అన్నదాతలైన మాజీ కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యులు కొంతం మంజుల మురళీధర్ దంపతులు 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాతలు, మాజీ ఎమ్మెల్యే గడ్డం మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గడ్డం సంజీవ్ రెడ్డి, గడ్డం మహేందర్ రెడ్డి, గడ్డం పూర్ణ రెడ్డి,లు నేటి అన్నదానం కొరకు అన్న పూజ నిర్వహించి దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అలాగే దూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్న భక్తులకు సౌకర్యార్థం గుట్టపైన కాటేజీల నిర్మాణం కొనసాగుతుందని భక్తులు ఇట్టి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ వారు సూచించారు. ఎవరైనా విరాళాలు ఇవ్వాలనుకున్నవారు దాతలు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ సుమన్, పిసి గంగారెడ్డి, కోడిగెల మల్లయ్య, ప్రొద్దుటూరు చరణ్ రెడ్డి, జిమ్మీ రవి సంధ్య పట్టు శంకర్, కొంతం మంజుల మురళీధర్, చందేసి శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, హజారి సతీష్, అలిశెట్టి నరేష్, రామా గౌడ్, సిద్దులగుట్ట సేవా సమితి, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
మంగళవారం
22.04.2025


# శరీరానికి చల్లదనంను ఇచ్చే తాటి ముంజలు



తాటి ముంజలు రుచికరమైనవి.ప్రతీ ఒక్కరు వేసవి కాలం ఆహా.... ఓహోఅంటూ తింటారు. శరీరానికి కావలసిన పోష కాలను ఇవి అందిస్తాయి. తాటి ముంజలు తాటిచెట్ల యొక్క కాయల నుండి లభిస్తాయి. యివి వేసవి దొరికే ముఖ్యమైన పండ్లలో ఒకటి. ఇవి చూడటానికి అందముగా, పట్టుకుం టే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా, నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని 'ఐస్ యాపిల్' అని కూడా అంటారు. ఎండాకాలం ప్రారంభం కాగానే తాటి ముంజలు మార్కెట్లో మనకు దర్శన మిస్తాయి. వీటిని కన్నడలో 'తాటి నుంగు' అని.. తమిళంలో 'నుంగు' అని, మలయాళంలో యెంగు అంటారు. శరీరా న్ని చల్లబరిచే తాటి ముంజలు ఆరోగ్యానికీ ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి.ఈ పండులో తక్కువ మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో శరీరానికి కావాల్సిన శక్తి ఉంటాయి.. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై చిన్న చిన్న మొటిమల్లా వస్తుంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాలి. ఎండాకాలంలో ఎన్ని నీళ్లు తాగినా నిర్జలీకరణ అయిపో వడం సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వీటిని తింటే ఈ సమస్య నుంచి మనల్ని కాపాడుకోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి, ఐరన్, క్యాల్షియం శరీ రానికి చాలా అవసరం. ఈ పండ్లు ఆకారంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచి లేత కొబ్బరిలా ఉంటుంది.గర్భధారణ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలితంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అం తేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయి. తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ, బి, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటివి పుష్కలం గా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతా యి. అలాగే చికెన్‌పాక్స్‌తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తా యి. ఈ పండులో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే వేడి ని తగ్గిస్తూ వుంది.అధిక ఎండ వేడిమికి కొంతమందికి ఒక్కోసారి వాంతులయ్యేట్లు అనిపిస్తుంది. ఇలాంటప్పుడు నిమ్మరసం తాగుతారు. ఒకవేళ నిమ్మర సంతో ఎలాంటి ఫలితం లేకపోతే తాటి ముంజలు తినడం మంచిది. వెంటనే ఆ సెన్సేషన్ నుంచి ఉపశమనం పొందవ చ్చు.తాటి ముంజలు.. వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్స ర్ కణాలను అభివృద్ధి చేసే ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి. కాబట్టి ఈ పండుని ఎక్కువ గా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచి.. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి.వేసవిలో బయటికి వెళ్లొస్తేనే అలసిపోతాం అంతేకాదు.. విపరీత మైన చెమట పోస్తుంది.. ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది. ఈ క్రమంలో శరీరం కోల్పోయిన నీటిని అందించి, అలసట నుంచి ఉపశమనం పొందడానికి ఒక సులువైన మార్గం తాటి ముంజల్ని తినడం..చాలామంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారో గ్యంతో బాధపడుతున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టువల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది. పల్లె పట్టణం అనే తేడా లేకుండా ప్రతి చోటా వేసవి కాలంలో తాటి ముంజలు విరివిగా దొరుకుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు వీటిని కొని ఆరగిస్తూ వున్నారు. వీటి ధరలు కూడా నామమాత్రంగా ఉండటంచే ప్రజలు ఇష్టపడి కొని తమ వేసవి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామాలలోని గీత కార్మికులు పట్టణాలు మరియు మండల కేంద్రాలకు వచ్చి ముఖ్యమైన కూడళ్ళలో వీటిని అమ్ముకొని ఉపాధిని పొందుతున్నారు. మనము కూడా వీనిని ప్రతి రోజు ముం జకాయలను ఇష్టముగా తిందాం. వాటి నుండి వచ్చేటువం టి పోషక పదార్థాలు, ఖనిజాలు, లవణాలు మన శరీరానికి అందే విధముగా చూసుకుందాం.



**కామిడి సతీశ్ రెడ్డి,**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా,**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

## రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

▶ **అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రాజీవ్ యువవికాసం పథకానికి సం బంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహిం చాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధి కారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పర స్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధి దారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యే కంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిడిఎం నాబార్డ్ వీరభద్రుడు, సంక్షేమ శాఖ అధికారులు, ఎం పీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి సన్మార్గంలో నడవాలి

▶ **స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు**



**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండల ఫరీదిలోని తొండల గ్రామంలో మహదేవ్ మందిర విగ్రహ ప్రతిష్ఠాపన కలుశరోహణ మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ తో పాటు మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి సన్మార్గంలో నడుస్తే అందరి కుటుంబాలు సుఖశాంతులతో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వేసనాలు మద్యపానం ధూపానం లాంటి వాటికి అలవాటై రోడ్లపై ఎక్కడపడితే అక్కడ తమల అమూల్యమైన ప్రాణాలను కోల్పోయి కుటుంబ సభ్యు లకు అనాథగా మిగిలిస్తున్నారు. ప్రతిరోజు మన భారత దేశ సనాతన ధర్మ సాంస్కృతి సాంప్రదా యాలను పాటిస్తే ప్రతినిత్యం మన భారత భూమి అతి పవిత్ర భూమి అని కొనియాడుతూ ఇలాంటి సత్తా వేడుకల్లో 8 రోజులు రోజుకు ఒక మహారాజ్ చెప్పినటువంటి భక్తి సందేశాలను వింటూ వాటిని పాటిస్తే మనం అందరం బాగుపడతామని తెలిపారు. అనంతరం నేరుగా పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల చేత తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కీర్తనలో స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, బైరిశెట్టి రాజన్న సాప్లి రమేష్ శివాజీ పటేల్, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు భారీ సంఖ్యలో ఉన్నారు.

## టీచర్ ను సన్మానించిన పూర్వ విద్యార్థులు



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్:** పదవీ విరమణ పొందిన పెద్ద అంబర్పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు కోకా శైలజను సోమవారం ఆమె వద్ద విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో నిర్వహించిన సన్మాన సభలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు టీచర్ తో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. తాము వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 సంవత్సరంలో టీచర్ శైలజ వద్ద విద్యను అభ్యసించామని తెలి యజేశారు. టీచర్ తమకు మంచి క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పడంతోనే తాము ఇవాళ జీవితంలో పలు రంగాల్లో ఉన్నత స్థానంలో స్థిరపడ్డామని తెలిపారు. తాము జీవితంలో స్థిరపడడానికి టీచర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. వారి శేష జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో అనునిత్యం ఆనందమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ ఉద్యోగ విరమణ శుభాకాంక్ష లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జె. వెంకటేశ్వర్ రెడ్డి, బుచ్చన్న, చంద్రశేఖర్, చెన్నయ్య, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

## అపర గణిత మేధావి శకుంతలా దేవి



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** గణాంకాలతోనే సమాజ స్థితి గతులు నిర్ధారిస్తారని నిత్య జీవితంలో గణితం పాత్ర అద్వితీయ మని, గణితమే జీవితంగా భావించిన అపర మేధావి, మానవ గణన యంత్రం శకుంతల దేవి చిరస్మరణీయురాలని సత్య శోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఖగోళ గణిత జ్యోతిష్య శాస్త్రవేత్త, మానవ గణన యంత్రం శకుంతలా దేవి 12వ వర్ధంతి సందర్భంగా సోమవారం సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శకుంతలా దేవి చిత్ర పటానికి పూల మాలనలంకరించి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ... బెంగళూర్ లోని సాధారణ కుటుంబంలో జన్మించిన శకుంతలా దేవి చిన్నప్పటి నుండియే గణితంలో అపార మేధావని తన తండ్రితో పాటు సర్కస్ కంపెనీలో పని చేస్తూ గణిత ప్రదర్శనలు ఇస్తూ పలువురి దృష్టిని ఆకర్షించుకున్నదని తెలిపారు. గణిత సంఖ్యలు కంఠస్థం చేయడం, అసాధారణ సామర్థ్యంతో కూడిన లెక్కలు అలవోకగా చేయడం క్యూబ్ మూలాలు లెక్కించడం వంటి అద్భుత గణిత పరిజ్ఞానం శకుంతలా దేవి సొంతం అన్నారు. దేశ విదేశాల విశ్వ విద్యాల యాల్లో శకుంతలా దేవి చేసిన గణిత శాస్త్ర పరిశోధనలు అవధానా లు తన ప్రతిభకు తార్కాణమని మరియు భవిష్యత్ తరాల వారికి ఆదర్శ ప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం

▶ **నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూసమస్యలకు శాశ్వత పరిష్కారమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. ముధోల్ మండలంలోని కారేగాం గ్రామంలో సోమవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో ధరణి వ్యవస్థతో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇప్పుడు భూభారతి చట్టం వాటికి సరైన పరిష్కారం అందించనుందని వివరించారు. ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రైతులు తమ హక్కులను చట్టబద్ధంగా నమోదు చేసుకునే అవకాశం కలుగుతుం దని వివరించారు. ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి భూభారతి చట్టా న్ని రూపొందించిందని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ఓఆర్ అప్డేషన్, సక్సెషన్, మ్యుటేషన్ వంటి సేవలు భూభార తిలో సులభంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కొత్త చట్టంతో 90 శాతం భూసమస్యలు తహసీల్దార్ స్థాయిలోనే పరి ష్కారం అయ్యే అవకాశం ఉందని, కేవలం 10 శాతం మాత్రమే ఆర్డీవో, కలెక్టర్ స్థాయికి వెళ్తాయని చెప్పారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. భూభారతి మా ర్గదర్శకాలను పవర్‌పాయింట్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలె క్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాథోడ్ సుదర్శన్, తహసీల్దార్ శ్రీకాంత్, పలువురు రైతులు గ్రామ స్తులు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురు పీఠంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రత్యేక పూజలు

▶ **భజన మండలికి భజన సామగ్రి బహుకరించిన శివకుమార్ గౌడ్**



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గురు పీఠంలో రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి శివకుమార్ గౌడ్ సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు హైకోర్టు న్యాయవాది శి వకుమార్ గౌడ్ శ్రీ గురు పీఠంలో సాయిబాబా దత్తాత్రేయ దేవా లయాలను కోట్లాది రూపాయలు తన సొంత డబ్బులు వెచ్చించి నిర్మిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ దేవాలయాల్లో ప్రతిష్టించే సాయిబాబా దత్తాత్రేయ స్వామి ఐదుగురు గురువుల విగ్రహాలు రెండు రోజుల్లో గూడూరు గ్రామానికి రానున్నాయి. ఈ విగ్రహాలను గురువారం నాడు శివ్వంపేట గూడూరు గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శివకుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు,అనంతరం శ్రీ గురు పీఠం కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. శ్రీ గురు పీఠం దేవాలయాల్లో విగ్రహాలను మే నెలలో ప్రతిష్ఠించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో రాజ్యం బిక్షపతి యాదవ్ నోముల హనుమంతు గుప్తా, జంగం వెంకటేష్, బల్కంపేట భాస్కర్, కొంతానపల్లి సత్యనారాయణ గౌడ్, జర్నలిస్టులు ఇసు గారి మల్లేష్, పల్లె వీరేష్,పోల్దాస్ వెంకటస్వామి, ప్రకాష్, మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీరాజ్ ఉద్యోగి



**చట్టం, ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో సోమవారం రోజు ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించా రు. ఈ దాడులలో 7వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పంచాయతీరా జ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగి శ్రీనివాస్ శర్మ పట్టబడ్డారు. పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వ హిస్తున్న శ్రీనివాస్ శర్మ, నందిపేట్ మండలం డొంకేశ్వర్ గ్రామంలోని సిసి రోడ్డు పనుల బిల్లులు మంజూరు విషయంలో ఒక కాంట్రా క్టర్ వద్ద 7వేల రూపాయల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సిసి రోడ్డు పనుల బిల్లుల విషయంలో కాంట్రాక్టర్ కు 4 లక్షల 75 వేల రూపాయల సిసి రోడ్డు పనుల బిల్లులు మంజూరు విషయంలో పీఆర్ ఉద్యోగి 7500 వేల రూపాయల డబ్బులు డిమాండ్ చేశాడని, దీనికి గాను 7వేల రూపాయలు సోమవారం రోజు ఏసీబీ అధికా రులను ఆశ్రయించిన బాధితుడు అధికారుల సూచనల మేరకు డబ్బులు ఇచ్చే సమయంలో రెడ్ హ్యాండెడ్ గా సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగి శ్రీనివాస్ శర్మను పట్టుకున్నట్లు నిజామాబా ద్ జిల్లా ఎసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏసిబి అధి కారుల దాడులతో ఒక్కసారిగా ఉద్యోగులంతా భయాందోళనకు గురయ్యారు. ఎసిబి అధికారు లకు ఉన్న నిబంధనల మేరకు సదరు కాంట్రాక్టర్ పేరును వెల్లడించబోమని గోప్యంగా ఉంచడం జరుగుతుందని డిఎస్పి అన్నారు. విచారణ పూర్తయిన అనంతరం హైదరాబాద్ నాంపల్లి కోర్టుకు సదరు ఉద్యోగిని తీసుకువెళ్తామని డిఎస్పి తెలిపారు. ఆయనతోపాటు ఏసీబీ దాడుల్లో నిజామాబాద్ ఏసీబీ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**చట్టం, ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో సోమవారం రోజు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పట్టణ కేంద్రంలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఓంకార్, బంజా విశ్వనాథ్, బానుప్రసాద్ కుటుంబ సభ్యులను, బీజేపీ కార్యకర్త సిధాపురం రాజు, తండ్రి చిన్న రాజేశ్వర్ నిన్న గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను, ఇటీవల కటికే రమేష్ తండ్రి మస్కట్ గంగారాం, అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట ఆర్మూర్ మునిసిపల్ మాజీ చైర్మెన్ కంచెట్టి గంగాధర్. బీజేపీ జిల్లా నాయకులు కలిగొట గంగాధర్, సర్వసమాజ్ అధ్యక్షులు కొట్టాల సుమన్, మాజీ కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు మందుల బాలకృష్ణ, బీజేపీ నాయకులు కలిగొట ప్రశాంత్, మిర్యాల్కర్ కిరణ్, బోడమిది నవీన్, కోడిగేలా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బాసంపల్లి శ్రీధర్ గౌడ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు సోమవారం నాడు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది,అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బాధిత మహిళకు మరో 39వేల రూపాయల సీఎం బాయిత కుటుంబానికి అందజేశారు, బాధిత కుటుంబాలకు సహాయనిధి చెక్కుల మంజూరుకు కృషి చేసిన నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డికి బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చింత స్వామి పిలుట్ల గ్రామం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,ఇదిలా ఉండగా పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం కాలు విరిగి బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మనో ధైర్యం కల్పించారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**చట్టం, లోకేశ్వరం :** లోకేశ్వరం దర్మోర గ్రామానికి చెందిన ఎండి లాల్ మహమ్మద్ మనుమడు ఎండి ఇజాన్ పటేల్ 2 వ పుట్టిన రోజు సందర్భంగా వారి తండ్రి ఎండి నవీద్ ఆర్థిక సహాయంతో ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో సోమవారం మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం ఆంజనేయులు లోకేశ్వర్ మండలం లోని గ్రామా లలో మోహల గ్రామ సరిహద్దులలో గల ఇటుక బట్టీలలో నర్సాపూర్ మండల్ చాక్ పెల్లి పరిసర ప్రాంతాలలో గల అత్యంత నిరుపేదలకు అదే విధంగా నిర్మల్ మండల్ చిట్యాల సరిహద్దులలో గల నిరుపేదలకు దాదాపు 140 మందికి అన్నదానంతో పాటు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగను పండ్లను వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కడుపునిండా అన్నం పెట్టిన సోమవారం పుట్టినరోజు జరుపుకుంటున్న యం డి ఇజాన్ పటేల్ పుట్టినరోజు జరుపుకుంటున్న శుభ సందర్భంలో భాగంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఆశీర్వా దాలు అందివ్వడం జరిగింది అని మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు తెలిపారు. ఇలాంటి బ్రతకమైన కార్యక్రమాలు చేస్తే మానవసేవ మాధవసేవ అన్నట్టు మానవ రూపంలో మాధవుడిగా వచ్చి సేవలు చేయడం చాలా మంచి గొప్ప కార్యమని కొందరు కొని అడుగుతూ వీరికి ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి కనిపించడం లేదా?

▶ **మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్**



**చట్టం, శివ్వంపేట :** గత పదేండ్ల కెసిఆర్ హయాంలో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మండలంలో, మండల కేంద్రమైన శివ్వంపేటలో చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనిపించడం లేదా అని మండిపడ్డారు. సోమవారం శి వ్వంపేటలో జరిగిన విలేఖరుల సమావేశంలో రమణ గౌడ్ మాట్లాడుతూ పొద్దున లేచింది మొదలు తన స్వంతంగా ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ముందుండేదే మహేష్ గుప్త అని అన్నారు. మాజీ జడ్పీటీసీ తన స్వంతంగా మండలంలోని గ్రామాలు, గిరిజన తండాలలో 55 మంచినీటి బోర్లు, 30 పైగా గ్రామాలకు ఎల్ ఈడీ లైట్లు, 4 వేల మంది ఆపద, సంపదలో పేదింటి కుటుంబాలకు ఆర్థిక సహాయం, నూతనంగా నిర్మిస్తున్న దేవాలయా లు, జాతరలు, పాఠశాలలో విద్యార్థులకు సహకారం అందించే గుణం మహేష్ గుప్తదే అన్నారు. శివ్వంపేట ప్రధాన రహదారిపై డివైడర్, బట్టర్ ఫ్లై లైట్లు, ఆధునిక అద్దాల బస్టాండ్, గ్రామంలో 8 మంచినీటి బోర్లు వేసి గ్రామ ప్రజల సమస్యలు తీర్చిన నాయకుడు మహేష్ గుప్త అని అన్నారు. చిల్రన్ పార్క్, వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్న మార్కెట్ యార్డ్, గ్రామంలో 90 శాతం సీసీ రోడ్లు మాజీ జడ్పీటీసీ హయాంలో వేసినవేనని ఆయన తెలిపారు. తన తాత దివంగత పబ్బ అంజయ్య హయాంలో నుండే గుడులు, గోపురాలు కట్టినట్లుగానే మాజీ జడ్పీటీసీ హయాంలో నూతనంగా కట్ట మైసమ్మ దేవాలయం, బగలాముఖీ అమ్మవారి శక్తిపీఠం నిర్మాణం కావడంతో శివ్వంపేట గ్రామం పేరు చరిత్రపుటల్లోకి చేరిందని ఆయన గుర్తు చేశారు. కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రతి ఇల్లిల్లు తిరిగి మహేష్ గుప్త కరోనా టెస్టులు చేపిస్తే, కరోనాలో కాంగ్రెస్ నాయకుల ముఖాలే కనిపించలేదని ఆయన మండిపడ్డారు. కెసిఆర్ హయాంలో కట్టిన పాఠశాలకే రంగులేయించి అదేదో అందంగా చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ లో పైరవిలు చేసి పిప్టీ, పిప్టీ తీసుకునే అలవాటు మాజీ జడ్పీటీసీ లేదని ఆయన కీతాబునిచ్చారు. గుండా స్వామి పెద్ద భూస్వామి కాదని, కాయకష్టం చేసుకునేటోని దగ్గర డబ్బులు తీసుకునే చిల్లర గుణం పబ్బ మహేష్ గుప్తది కాదని, పది మందికి తన స్వంతంగా ఆదుకోవడమే తప్ప దోచుకోవడం ఆయనకు తెల్వదని, పెద్దోళ్లను విమర్శిస్తే పెద్దోళ్ళు కారని, అధికారం ఉంది కదని ఏది మాట్లాడితే అది నడుస్తదనుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామకమిటీ అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, కొండల్, బాసం పల్లి రామగౌడ్, పైనం యాదగిరి, పోచగౌడ్, లక్ష్మీనారాయణ, సుదర్శన్ గౌడ్, పంబళ్ల సంతోష్, గుండ స్వామి, ముద్దగల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## వరంగల్ సభను విజయవంతం చేయాలి



**చట్టం, శంషాబాద్ :** వరంగల్ లో ఈనెల 27వ తేదీన జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అన్నారు. సోమవారం శంషాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం కార్తీక్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ... అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతోందని కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ రాష్ట్రాన్ని పాలించే హక్కు ఒక్క కేసీఆర్ కె ఉందని ఆయన అన్నారు. ఏప్రిల్ 27వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను గ్రామాల నుండి పట్టణాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, సత్యనారాయణ గౌడ్, రాజశేఖర్ గౌడ్, యాదగిరి, కొమ్ము జంగారావు, మహేష్ యాదవ్, కొమ్ము గోపాల్, అనంతుల్లా రమేష్, లింగం శ్రీశైలం, ప్రశాంత్, కుమార్, రామ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర నాయకులు రఘు పుట్టినరోజు సంబురాలు



**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు నిత్యసాయి ట్రస్ట్ అధినేత డాక్టర్ రఘు జన్మదినం సందర్భంగా బీజేపీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ప్రజలకు వైద్య సేవలో నిత్యసాయి ట్రస్ట్ ద్వారా ఎంతో అండదండలుగా నిలుస్తూ బీజేపీ పార్టీకి ఏనలేని సేవలు చేస్తున్న డాక్టర్ రఘుకు పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు వడ్డేపల్లి శ్రీనివాస్, బోడ్ల రమేష్, రుద్ర శ్రీనివాస్, పీసు రాజేందర్, బాయి లింగారెడ్డి, గుంటుక సదాశివ్, సుకేందర్ గౌడ్, కొమ్ముల రాజ్ పాల్, ధోనికేల నవీన్, మిట్టపల్లి కృష్ణమూర్తి, నందు, ఇల్లేందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 13 వ రోజుకు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసనలు



**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం ఆర్జీయూకేటీ బాసరలోని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ సేవలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ.. చేపట్టిన నిరసన సోమవారం నాటికి 13వ రోజుకు మైలురాయిని చేరుకుంది. 13 వ రోజు కార్యక్రమంగా వారు వినూత్నంగా నల్ల గొడుగులతో మండుతున్న ఎండల్లో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం భూభారతి కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అధికారులు కొందరు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆర్మూరు నియోజకవర్గం శాసనసభ్యులు రాకేష్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కలిసి సమస్యలపై ప్రత్యేక వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగానే కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌కు న్యాయం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉపేందర్, కృష్ణ ప్రసాద్, శంకర్, వహీద్, డాక్టర్ విటల్, రవికుమార్, కార్తీక్, నాగమణి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు. నిరసనకారులు తమ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## ధరణి కంటే అత్యంత ఉత్తమమైన పోర్టల్ భూ భారతి



**చట్టం, మెదక్ ప్రతినిధి :** ధరణి కంటే అత్యంత ఉత్తమమైన పోర్టల్ భూ భారతి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం పాపన్న పేట మండలం మల్లంపేట గ్రామంలో రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్, సతీష్ సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా భూభారతి చట్టంలోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి.. చారిత్రాత్మక చట్టం *అని నూతన భూ భారతి చట్టంతో భూమికి భూధార్ కార్డు జారీచేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు. సాధాబైనామ దరఖాస్తు లను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని, భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని.. ఇలా రెవెన్యూ వ్యవస్థ ను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారు. అవగాహన సదస్సు లో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్,రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో పెండింగ్ సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

- **అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) 2025 చట్టాన్ని తీసుకువచ్చిందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. ఆదివారం బాసర రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అభ్యంతరాలుంటే కలెక్టర్ వద్ద అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అనంతరం రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎం పి డి ఓ అశోక్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

- **అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పించన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను అదనపు కలెక్టర్ ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. ప్రతి సోమవారము ఉదయం 10:30 నుంచి 11 గంటల మధ్యలో, దూర ప్రాంత ప్రజలు 91005 77132 ను సంప్రదించడం ద్వారా తమ సమస్యలను తెలుపవచ్చునన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ అభిలాష అభినవ్

- **ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు**



**చట్టం, బాసర :** భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో భూభారతి కార్యక్రమంలో భాగంగా బాసరకు రావడంతో అంతకుముందు నేరుగా పవిత్ర క్షేత్రమైన బాసర సరస్వతి అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. అంతకుముందు కలెక్టర్కు బాసర రాజన్న అతిథి గృహంలో గౌరవవందనం స్వీకరించి నేరుగా కలెక్టర్ అమ్మవారి దర్శనానికి బయలుదేరగా ఆలయ సిబ్బంది పూర్ణకుంభమేళంతో ఘనంగా స్వాగతించి ఆలయ మర్యాదలతో అమ్మవారి గర్భగుడిలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేపట్టి వేద పండితుల వేదమంత్రాల మధ్య మహా మంగళహారతినిచ్చి అమ్మవారి తీర్థ లడ్డు ప్రసాదాలను బహుకరించారు. అనంతరం శేష వస్త్రాలను అమ్మవారి ప్రధానం చేశారు ఈ అనంతరం దేవస్థాన విశేషాలు కలెక్టర్‌కు వివరించారు. ఆలయ పరిసరాల్లో స్వచ్ఛత, భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తుల సౌకర్యాల కోసం మెరుగైన ఏర్పాట్లు చేయాలని బాసర ఆలయ అధికారులను ఆలయంలో ఎల్లప్పుడూ పరిసరాల పరిశుభ్రతతో పాటు స్వచ్ఛత పాటించాలని భక్తుల నుండి ఎటువంటి కాంప్లెట్ రాకుండా చూడాలని ఆదేశించారు. నేరుగా ఆలయ పరిసరాల్లో అక్కడక్కడ విస్తృత తనిఖీలు కూడా చేయడం జరిగింది అనంతరం రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సుధాకర్ రెడ్డి, భైంసా ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, బాసర తహసీల్దార్ పవన్ చంద్ర తో పాటు దేవస్థాన సిబ్బంది పోలీసు సిబ్బంది, ముధోల్ సిఐ మల్లేష్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

- **కమిషనర్ రవీందర్ రెడ్డి**
- **ఘనంగా టీచర్ శైలజ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం**



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్ :** పెద్ద అంబర్పేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు కోకా శైలజ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యా బోధన చేస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు శైలజ మేడంతో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. టీచర్ ఏ పాఠశాలలో పనిచేసినా ఒక ప్రత్యేకత, అంకితభావం, సమయపాలనతో క్రమశిక్షణతో విధులు నిర్వహించారని వారి సేవలను కొనియాడారు. వారి శేష జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో అనునిత్యం ఆనందమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. శైలజ మేడం మాట్లాడుతూ...తన ఉపాధ్యాయ వృత్తి ప్రస్థానంలో ఎందరో విద్యార్థుల్ని జాతి గర్వించే ఉత్తములుగా, ఉన్నతులుగా తీర్చిదిద్దానన్నారు. తాను ఎక్కడ పని చేసినా ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూర్తి సహాయ, సహకారాలు అందించారన్నారు. తనకు సహకరించిన ఉపాధ్యాయులకు, అధికారులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. తర్వాత పాఠశాల ఉపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పూల మాలలు, శాలువలతో టీచర్ కోకా శైలజను సన్మానించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరినీ టీచర్ కోకా శైలజ శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన డాన్స్ లు,పాటలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టి. రామచంద్రా రెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు విష్ణుమూర్తి, టీచర్లు దయాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రవీందర్ రెడ్డి, విద్యుల్లత, మాధవి, జ్యోతిర్మయి, పద్మజ, ఉమాపతి, రాజశేఖర్, వెంకటలక్ష్మి, జగన్మోహన్ రెడ్డి, శంకర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ గుప్తాను విమర్శించే హక్కు నవీన్ గుప్తాకు లేదు

- **ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి**



**చట్టం, శివ్వంపేట :** ప్రముఖ సంఘ సేవకులు,మెదక్ జిల్లా శివ్వంపేట మాజీ జడ్పిటిసి సభ్యులు,ప్రజల ఆపద్బాంధవుడు పబ్బ మహేష్ గుప్తాను విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తాకు లేదని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్ గుప్తా పై ఒక్క మాట అన్న దేవుని మీద ఉమ్మి వేసినట్లేనని ఆయన అన్నారు. నేటి సమాజంలో మహేష్ గుప్తా ప్రజలందరికీ ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారని ఆయన వివరించారు. 17 నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో శివ్వంపేట మండలంలో ఏం అభివృద్ధి చేశారు. చూపించాలని ఆయన సవాల్ విసిరారు. మహేష్ గుప్తా పై అసత్యపు ఆరోపణ చేసే నవీన్ గుప్త వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో గ్రామాలలో ఎలా తిరుగుతారో చూస్తామని గొర్రె వెంకట్ రెడ్డి హెచ్చరించారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, హయాంలో శివ్వంపేటలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. విలేకరుల సమావేశాలు పెడుతూ లేనిపోని విమర్శలు చేయడం నవీన్ గుప్తాకు అలవాటుగా మారిందని, ఈ పద్ధతి మార్చుకోవాలని గొర్రె వెంక రెడ్డి సూచించారు. పనికిరాని ఆరోపణలు విమర్శలు చేసే ప్రజలే ముందు తిరగబడతారని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు ఉప్పునూతల వెంకటేష్ గౌడ్, సదానందం తదితరులు ఉన్నారు.

## ఆదుకున్న విద్య అధికారులు



**చట్టం, రామాయంపేట :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం నాడు రోడ్ ప్రమాదంలో మరణించిన చేగుంట సీఆర్పీలు రమేష్ మరియు శ్రీనివాస్ కుటుంబలకు DEO, MEO చేతుల మీద నార్సింగి మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల నుండి సేకరించిన 3800000 రూపాయలు బాధిత కుటుంబాలకు అందజేశారు.

## నార్సింగి ఎంఈవోకు తపస్ సన్మానం



**చట్టం, రామాయంపేట :** నార్సింగి మండల ఎంఈఓ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్సింగి ప్రధానోపాధ్యాయులు పదవి విరమణ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, తపస్ నార్సింగి మండల అధ్యక్షులు స్వామి, మల్లేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**చట్టం, రామాయంపేట :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం నాడు వల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశ లక్ష రూపాయల లబ్దిదారులకు వారి ఖాతాలో జమైన సందర్భంగా సీఎం చిత్రపటానికి వినోద్, రాజేష్, గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**చట్టం, ఎల్లారెడ్డి:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నేడు ఎల్లారెడ్డి మార్కెట్ హాలులో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు కు ఘనంగా పూలమాలవేసి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎలాంటి ప్రలోభాలకు ఎలాంటి ఒత్తిడిలకు లొంగకుండా గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరంతరంగా ఎల్లవేళలా జాతి కోసం పోరాటపటిమతో నిరంతర కృషి చేస్తూ అలుపెరుగని పోరాటంలో పాలుపంచుకొని వర్గీకరణ సాధించిన సందర్భంగా ఆయనను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్ఆర్పిఎస్ మండల కమిటీ నాయకులు అధ్యక్షులు శివానందం , ఉపాధ్యక్షులు ఎల్లు బాబు, ప్రధానకార్యదర్శి రాజు, సలహాదారులు మానేయ మరియు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు సామెల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ యుగంలో వినియోగదారులకి రక్షణ కావాలి

- సీపీఐ నేత హరిబాబు
- కల్తీ ఆహారానికి చెక్ పెట్టేందుకు వినియోగదారులే బలంగా నిలవాలి.
- సిసిఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చదలవాడ హరిబాబు
- కల్తీ ఆహారాలపై అవగాహన పెంపుదల అవసరం: సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు భీమ్ రెడ్డి




**చట్టం, షాద్ నగర్:** గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ ఆహార పదార్థాల వల్ల పెరిగిపోతున్న ఆరోగ్యప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కన్జ్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు అన్నారు. సోమవారం షాద్‌నగర్‌లో సీసీఐ తెలంగాణ శాఖ, అగ్మార్క్ డిపార్టుమెంట్ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఇది కలియుగం కాదు కల్తీయుగం: హరిబాబు**

ప్రస్తుతం పాలు, టీ పొడి, పసుపు, కారం వంటి నిత్యావసర వస్తువుల నుంచి, బిర్యానీల్లో వాడే మాంసం, హోటళ్లలో వేయిస్తున్న వండుడు నూనెల వరకు అన్నిటిలోనూ కల్తీ ఉందని, దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాండ్స్ ప్రమోట్ చేస్తున్న సినీ నటులు కూడా చట్ట ప్రకారం బాధ్యులే అని, 2019 వినియోగదారుల చట్టం ప్రకారం ఐదేళ్ల జైలు శిక్షతో పాటు ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చని తెలిపారు.

**విద్యార్థులకు వినియోగదారుల క్లబ్‌లు: భీమ్ రెడ్డి**

ఈ సందర్భంగా సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ... జూన్ నెల నుంచి హైస్కూల్స్, కళాశాలలలో వినియోగదారుల విద్యార్థుల క్లబ్‌లను ఏర్పాటు చేసి, వారికి ప్రతి నెల రెండు రోజులు అగ్మార్క్, బీఐఎస్ యాప్ వంటి అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. బంగారానికి కలిపే హానికర రసాయనాల వల్ల ఆరోగ్యపరమైన ప్రమాదాలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా ఇరీడియం పౌడర్ వాడకం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ పెరుగుతుందని చెప్పారు.

**ఆర్వో వాటర్ ప్లాంట్లలో నీరు అన్‌సేఫ్: డా. కొమ్ము వెంకన్న బాబు**

డాక్టర్ వెంకన్న బాబు మాట్లాడుతూ..నీలి కేన్లలో అమ్ముతున్న వాటర్, బ్రాండెడ్ వాటర్ బాటిళ్లలో మినరల్స్ లేవని, ఈ రకమైన నీరు కీళ్ల నొప్పులు, ఊబకాయాన్ని పెంచుతున్నదని తెలిపారు. మున్సిపాలిటీ నీటిని వడబోసుకుని త్రాగాలని సూచించారు.

**పానీపూరీల్లో ఈకోలియా అపాయం ఘనమే**

సిసిఐ జనరల్ సెక్రటరీ సుప్రభ మాట్లాడుతూ...స్ట్రీట్ ఫుడ్‌గా అందించే పానీపూరీల్లో వాడే నీటిలో ఈకోలియా బ్యాక్టీరియా ఉన్న కారణంగా కొన్ని రాష్ట్రాలు వాటిని నిషేధించాయని తెలిపారు.

**కర్రీ పాయింట్ల టేస్టెడ్ సాల్ట్ వల్ల క్యాన్సర్ ముప్పు**

సిసిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ మాట్లాడుతూ... చిన్న చిన్న హోటల్స్, కర్రీ పాయింట్లు అధికంగా వాడే టేస్టెడ్ సాల్ట్ వల్ల వినియోగదారులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.

**అగ్మార్క్ ప్రదర్శన... కల్తీ ఎలా గుర్తించాలో చూపించారు**

అగ్మార్క్ చీఫ్ కెమిస్ట్ సుభాషిని, జూనియర్ కెమిస్ట్ కుసుమ కుమారి కల్తీ పదార్థాలపై చిన్న ప్రయోగాలతో అవగాహన కల్పించారు. నెయ్యి, తేనె, పసుపు, మిరియాలలో కలిపే పదార్థాల వలె కల్తీలను ఎలా గుర్తించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న బాబు, ప్రవీణ్, సువర్ణలు సమన్వయంగా నిర్వహించారు. గ్రంథాలయ వైస్ చైర్మన్‌లు నక్క బాలరాజ్, వీరేష్, అయూబ్ ఖాన్, మాధురి, సత్యనారాయణ రెడ్డి, మల్లికార్జున నాయక్ ,రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సింలు, అర్జున్ రెడ్డి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి



**చట్టం, శంకరపట్నం :** వడదెబ్బతో మహిళ మృతి సంఘటన వివరాలు శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉడిగే ఐలమ్మ,( 40) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంది. ఆదివారం యధావిధిగా వ్యవసాయ పనులకు వెళ్లడంలో వడదెబ్బ తాకడంతో అస్వస్థకు గురైంది. సోమవారం తెల్లవారుజామున మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతి చెందడంతో కుటుంబంలో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక



**చట్టం, షాద్‌నగర్:** ఫరూక్‌నగర్ మండలానికి చెందిన దుసకల్ గ్రామ యువకుడు చెన్నయ్య తన అచంచలమైన సంకల్పంతో, అనంతమైన కృషితో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలను గెలుచుకుని గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలిచాడు.సాధనకు మార్గం కష్టం అయినా లక్ష్యానికి మాత్రం వెనకడుగు వేయలేదు.టీజీటీ, పీజీటీ, గురుకుల జూనియర్ లెక్చరర్ (జేఎల్), మరియు జనరల్ జేఎల్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తన ప్రతిభను చాటిన చెన్నయ్య, ఒకే వ్యక్తి నాలుగు టీచింగ్ ఉద్యోగాలకు ఎంపిక కావడం ద్వారా అత్యంత అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. పేద కుటుంబం నుండి వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా చదువుపట్ల ఉన్న నిబద్ధతను ఒక్కరోజు కూడా విస్మరించలేదు. ఎటువంటి కోచింగ్ కూడా లేకుండానే స్వయంగా చదువుతూ, ప్రభుత్వ పాఠశాలల నుండే విద్యను అభ్యసించిన చెన్నయ్య, మధ్య స్థాయి విద్య నుంచి పీజీ వరకూ రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థలలోనే కొనసాగాడు. ప్రతికూల పరిస్థితుల మధ్య అనేక అర్హత పరీక్షలు కష్టపడి రాసి విజేతగా నిలిచాడు. తన విజయాల వెనుక తల్లిదండ్రులు, గురువులు, స్నేహితుల మద్దతు ఉందని చెన్నయ్య పేర్కొన్నాడు. ఒక గ్రామీణ యువకుడిగా చదువు ఓ ఆయుధంలా మారి నాకు జీవితాన్ని మలిచిందని పేర్కొన్నాడు. ఎక్కడ ఉన్నా, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా, దృఢ సంకల్పం ఉంటే ఏమైనా సాధ్యమే,అని చెబుతూ సమాజానికి సందేశమిస్తున్నారు.చెన్నయ్య విజయగాథ ఇప్పుడు దుసకల్ గ్రామం గర్వించదగ్గ కథగా మారింది. అతని జీవన ప్రయాణం ఎన్నో కలల్ని మేల్కొలిపేలా మారింది. దీంతో గ్రామంలో ఉన్న యువకులు పలువురు ప్రముఖులు అతన్ని అభినందిస్తూ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి



**చట్టం, నసురుల్లాబాద్:** చలో వరంగల్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బరి బహిరంగకూ విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులతో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగ సభకు భారీ మొత్తంలో సభ విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుండి పెద్ద మొత్తంలో, టిఆర్ఎస్ పార్టీ నాయకులను తరలించే విధంగా మండల నాయకులు ప్రజల్లోకి వెళ్లి వరంగల్ సభ పై తెలియజేయాలని ఆయన మండల నాయకులకు తెలియజేశారు. ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు నర్సింలు గౌడ్, టీ సాయిలు,డి సాయిలు, షఫీ, మండలాల నియోజకవర్గ స్థాయి టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఇల్లు కట్టిస్తా



**చట్టం, రామగుండం:** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ ఠాగూర్ స్థానిక కార్పొరేషన్ పరిధిలోని 39వ వార్డు చంద్ర శేఖర్ నగర్ పరిధిలో ఒడియా వాసులు నివసిస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు. సాయంత్రం వేళ జరిగిన ఈ పర్యటనలో స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ ఠాగూర్ మాట్లాడుతూ "ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి 'ఇందిరమ్మ ఇల్లు' అందించడమే మా లక్ష్యం. ఎవ్వరూ ఇల్లు లేకుండా ఉండరాదు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాల్ని ప్రతి అర్హ కుటుంబానికి అందించేందుకు కట్టుబడి ఉన్నాను. మీ సౌకర్యార్థం అన్ని పథకాలు సమర్థవంతంగా అమలు చేయించేందుకు మున్ముందు మరింత కృషి చేస్తాను," అని చెప్పారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటానని, ప్రతి కుటుంబానికి అభివృద్ధి, న్యాయం అందించేందుకు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పలువురు ఒడియా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ భిక్షుకు బిక్ష అందజేత



**చట్టం, తానూర్:** నిర్మల్ జిల్లా తానూర్ మండల పరిధిలోని తొండల గ్రామంలో సోమవారం విశ్వరత్న భారతరత్న డాక్టర్ భీమ్రావు రాంజీ 134వ అంబేద్కర్ జయంతి కార్యక్రమం లో ముదురు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారయణ రావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ జయంతిలో భాగంగా బౌద్ధ భిక్షువుకు సోమవారం బౌద్ధ ఆచార్య ప్రకారం భిక్షటాలను అందజేశారు బౌద్ధ మత గురువుల సమక్షంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా బోస్లే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ.. ప్రతి పల్లె పల్లె నా డాక్టర్ భీమ్రావు రామ్ జి 134 జయంతి వేడుకలను జరుపుకోవాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తరాలు జారీ చేయగా ఈనెల 31 వరకు గ్రామ గ్రామాన ఆ మహనీయుని జీవిత చరిత్రపై కొంత తెలుసుకొని వారిపట్ల ఎంత చెప్పినా తక్కువేనని సముద్రం లాంటి చెదులు చదివిన 34 డిగ్రీలు పూర్తి చేసుకున్న ఏకైక భారతీయుడు వ్యక్తిగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానిస్తున్నారని రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ కొందరు దుష్టశక్య వ్యక్తులు ప్రచారం చేయడంతో ఎంత ఏమైనా రాజ్యాంగ మారిస్తే దేశం అల్లకల్లోలం అవుతుందని రాజ్యాంగంలో మార్చే శక్తి ఎవరికీ లేదని తెలిపారు. ముఖ్యంగా దళితులు ఉన్నతమైన చదువులు చదువుకొని ఆర్థికంగా సామాజికంగా మౌలికంగా ఎదుగుతేనే వారి జీవితాలు బాగుపడతాయని పేర్కొన్నారు. మత్తు బానిసలకు దూరమై బుద్ధుని సన్మార్గంలో నడుస్తే అందరం సుఖశాంతులతో ఉంటామని అదేవిధంగా నారయణ రావు పటేల్ తొండాల గ్రామంలో బుద్ధ విహార్ కట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున 5 లక్షల రూపాయలు మంజూరు చెపిస్తనని వాగ్దానం చెసారు. ఈ కార్యక్రమంలో తానూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చంద్రకాంత్, గోవింద్ పుండ్లిక్, మాధవ రావు పటేల్ సదా శివ, భోజరాం పటేల్, నరేందర్, ఓం ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శంకర్ చంద్రే గ్రామానికి చెందిన బౌద్ధ ఉపాసకులు ఉపాసికులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు భారీ సంఖ్యలు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**చట్టం, మెదక్ ప్రతినిధి :** హవేలి ఘనపూర్ మండలం కుచానపల్లి, గజిరెడ్డిపల్లి బూరుగుపల్లి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. హవేలీ ఘన్పూర్ మండలంలో పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్ బూరుగుపల్లి గజిరెడ్డిపల్లి, కుచాన్పల్లి విస్తృతంగా పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండలంలో కుచాన్పల్లి, ఐకెపి కొనుగోలు కేంద్రం, బూరుగుపల్లి, గజిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేయగా సమర్థవంతంగా కొనుగోలు జరుగుతున్నట్లు, నిర్వాహకుల ద్వారా తెలుసుకొని ధాన్యం కొనుగోలులో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎంఈఓ లక్ష్మీనారాయణ



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను మండల విద్యాధికారి ఎం ఈ ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ట్రిన్నింగ్ ఆఫ్ స్కూల్ అనే కార్యక్రమంలో భాగంగా ఎం పి యు పి ఎస్, లింగాపూర్, ఆముదాలపల్లి, రాజాపూర్, కాచాపూర్, విద్యార్థినీ విద్యార్థులను తీసుకొని వచ్చి మోడల్ స్కూల్ క్షేత్ర సందర్శన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు మోడల్ స్కూల్ లోనే ప్రత్యేకతలు ,తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ లు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ లు, అటల్టి థింకరింగ్ ల్యాబ్, లాంగ్వేజ్ ల్యాబ్, సోషల్ ల్యాబ్, మ్యాచ్ ల్యాబ్, పరిచయం చేస్తూ చూపించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యా బోధన నుంచి మొదలుకొని పాఠశాలలో ఉన్న వసతులు, చూసి సంతోషించారు. అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మాట్లాడి, వారి బోధన ప్రతిభను ప్రశంసించారు. మోడల్ స్కూల్ ప్రాంగణం వాతావరణం స్కూల్లో ఉన్న వసతులు, మండల కేంద్రంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరమని వాటిని ఉపయోగించుకుంటూ, విద్యార్థులు మోడల్ స్కూల్ లలో చేరాలని తెలియజేశారు. ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమం వల్ల ప్రాథమికోన్నత పాఠశాలలు మోడల్ స్కూల్ సందర్శించడం సంతోషం కలిగించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.సరిత, ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, కనకలక్ష్మి, డా.మహేందర్ తో పాటు సి ఆర్ పి తిరుపతి, పి ఈ టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే పుస్తకం హవేళి ఘణపూర్ అమృత గుళికలు




**చట్టం, మెదక్ ప్రతినిధి :** నీతి, న్యాయం, ధర్మంతో కూడిన రచనలు చరిత్రలో నిలిచిపోతాయని అందుకు తార్కాణం హవేళి ఘణపూర్ అమృత గుళికలు నిదర్శనమని జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హవేళి ఘనపూర్ నందు బడి పిల్లలు రాసిన హవేళి ఘణపూర్ అమృత గుళికలు పుస్తకావిష్కరణ చేసి మాట్లాడుతూ బాల్యం నుంచే విద్యార్థులు బాధ్యతాయుతమైన రచనలు చేసినప్పుడు సమాజంలో మార్పు తీసుకురావచ్చని, అందుకు కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, పుస్తక సంపాదకులు ఉండ్రాళ్ళ రాజేశంలను అభినందించారు. సాహిత్య సృజన కలిగిన విద్యార్థులు భవిష్యత్ లో ఏ రంగంలో ఉన్న సమాజ సేవ చేస్తారన్నారు. ఏఎంఓ సుదర్శన మూర్తి మాట్లాడుతూ పుస్తకాలు చదవాల్సిన సమయంలో విజ్ఞానం పొంది పుస్తక రచనలు చేయడం సంతోషమన్నారు. ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఫలితంగా బాలసభ ఏర్పాటు చేసి విద్యార్థుల సృజనకు పట్టం కట్టేలా ఈపుస్తకం దోహదపడుతుందన్నారు. ఎంఇఓ మధుమోహన్ మాట్లాడుతూ హవేళి ఘనపూర్ విద్యార్థులు అన్ని రంగాలతో పాటుగా సాహిత్య కృషి చేయడం అభినందనీయమన్నారు. పుస్తక సమీక్షకులు వరుకోలు లక్ష్మయ్య కవిత, కథ, గేయం, పాటలతో పుస్తక విశేషాలు తెలిపి మంత్రముగ్ధులను చేశారు. ఏఎంసి చైర్మన్ స్వాతి ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్యామల, రవీందర్, దెవులా, మహేశ్వరచారి, నల్ల అశోక్, ఎల్లమ్మ, రమేష్, మధుసూదన్, వెంకటేష్ తల్లిదండ్రులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో ప్రాజెక్టులో దూకి ఒకరి ఆత్మహత్య



**చట్టం, నిజాంసాగర్ :** జీవితం మీద విరక్తి కల్గి నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలానికి చెందిన అబ్దుల్ సలాం(37) వేదింపులు భరించలేక భార్య ఒక సంవత్సరం క్రితం ఉరి వేసుకుని మృతి చెందింది. దీంతో మృతురాలి తల్లి దండ్రుల పిర్యాదు మేరకు అబ్దుల్ సలాం పై కేసు నమోదు కాగా జైలుకు వెళ్ళాడు. ఇతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీళ్ళు నిర్మల్ ఉంటారు. జైలు నుండి విడుదలై వచ్చిన తర్వాత తన ముగ్గురు పిల్లలను చూడటానికి వెళ్తే రానివ్వక పోవడంతో మానసికంగా క్రుంగిపోయి జీవితం పై విరక్తి చెంది నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీంతో మృతుడి తమ్ముడు అబ్దుల్ రెహమాన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పెద్ద నరసయ్య కుటుంబానికి పరామర్శ



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వెంకటంపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి పెద్దనరసయ్య గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని కి కాంగ్రెస్ వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ సర్పంచి బండ శ్రీనివాస్ యాదవ్, వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురామ్ గౌడ్, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఆవునూరి పెద్ద నరసయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## స్టార్ టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** స్టార్ టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఏకగ్రీవంగాఎన్నికున్నారు. హన్మకొండ గోపాల్ పూర్ కే జి రెడ్డి కవెన్షన్స్ లో జరిగిన ఈ నూతన కమిటీ అధ్య క్షులుగా బి పరి పూర్ణ చారి, ప్రధాన కార్యదర్శి గా బిల్ల రఘునాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా డి శరవణ్, కోశాధికారి గా బానోత్ కృష్ణ, ఆడిటర్ గా జి అనిల్ కుమార్, ఈ ఏకాంబ్రము, సలహాదారులుగా కామిడి సతీష్ రెడ్డి, కార్యదర్శిగా పి బాపు ఎన్నిక అయ్యారు. ఉపాధ్యాయ ఎం ఎల్ సి గా శ్రీపాల్ రెడ్డి ని గెలిపించి వారి సన్మాన సభ విజయంతము mలో ఎంతగానో కృషి చేసిన పి ఆర్ టి యు సంఘం నేపథ్యము కలిగిన ఉమ్మడి వరంగల్ లోని వివిధ పాఠశాలల్లో పని చేస్తూ లైక్ మైండెడ్ ఉన్న వారితో కలిసి ఈ సంఘం ఏర్పాటు చేసినట్లు ఒకరి కష్ట సుఖాలల్లో మరొకరు పాలు పంచుకుని పరస్పర సహకారంతో ముందుకు పోతున్నట్లు నకి రెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్ రాథోడ్ లు అన్నారు. సుమారు ముప్పయి మంది సభ్యులు సంఘంలో ఉన్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అభినందన



**చట్టం, ముధోల్ :** ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ కమిటీలో ఎస్. కె.నాజీం అహ్మద్ ముధోల్ మండల సోషల్ మీడియా కన్వీనర్ దిగంబర్ శివ భాయ్ ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజి శాసన సభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ శాలువాతో సత్కరించారు. వీరు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో కిషన్ పతంగి,అజీజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నారాయణరావు పటేల్ మాట్లాడుతూ న్యాయబద్ధంగా ఇందిరమ్మ ప్రభుత్వాన్ని జ్ఞాపకం తీసుకుంటూ పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలని ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లి అభివృద్ధి దిశగా చూసే లక్ష్యం మీరందరిదీ అని కొనియాడుతూ ప్రతి ప్రజా ప్రతినిధి కానీ కార్యకర్త సైనికుడుల కాంగ్రెస్ పార్టీలో పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పలువురు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం, రామాయంపేట :** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, కాకి రాజయ్య, సంగెపు నారాయణ, రాగుల బాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో మక్కా పంట దగ్ధం



**చట్టం, నారాయణఖేడ్:** షార్ట్ సర్క్యూట్ తో ఒక ఎకరం మక్కా పంట కాలి బూడిద అయింది. ఈ సంఘటన కంగ్టి మండల ఘనపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కంగ్టి మండల తడ్కల్ గ్రామానికి చెందిన భగవాన్ సయ్యద్ అనే రైతు తనకున్న ఎకరం భూమిలో మక్కా సాగు చేస్తున్నాడు.పంట చేతికి వచ్చే సమయానికి మక్క పంట షార్ట్ సర్క్యూట్ తో పంట మొత్తం కాలి బూడిద అయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు రూ.50 నుండి 60 వేల వరకు తనకు పంట నష్టం వాటిలినట్లు తెలిపారు. తమ యొక్క కుటుంబం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని ఉన్నతాధికారులు వేడుకుంటూ రైతు కుటుంబం బోరున విలపించింది.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

- యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చంద్లాపురం మధు



**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చంద్లాపురం మధు జిల్లాలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం మారినా పాఠశాల విద్యను అందిస్తున్న ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఫీజులను మాత్రం నియంత్రించడంలో ప్రభుత్వాలు ఎందుకు చొరవ చూపించడం లేదు, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, లా, మెడిసిన్, నర్సింగ్ ఇలా ప్రతి కోర్స్ కు ప్రభుత్వమే ఫీజులను నిర్ణయిస్తుంది కానీ పాఠశాల మరియు ఇంటర్మీడియట్ విద్యకి మాత్రం ప్రభుత్వాలు ఎందుకు ఫీజులను నిర్ణయించడం లేదు. కనీసం విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేయాలని, జిల్లా స్థాయిలో ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి దీనికి చైర్మన్ గా కలెక్టర్ ఉండి జిల్లాలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు పెంచుకోవాలి అని అంటే యాజమాన్యం తప్పనిసరిగా ఈ కమిటీల అనుమతి తీసుకుని పెంచుకోవాల్సి ఉంటుంది కానీ ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా ట్రాఫిక్ చట్టాలను, రెవెన్యూ చట్టాలను మాత్రమే అమలు చేస్తూ ప్రజల నుండి పన్నులు వసూలు చేయడానికి ఆసక్తి ఉంది కానీ ప్రజలకు తక్కువ ఫీజులకే నాణ్యమైన విద్యను అందించడానికి ఆసక్తి లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దీనిపై శ్రద్ధ వహించి రాష్ట్రవ్యాప్తంగా ఫీజులను నియంత్రించే విధంగా చట్టాలను అమలు చేయాలని, నాణ్యమైన విద్యను సరసమైన ధరలో అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినయ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తడ్కల్‌లో భూ భారతిపై అవగాహన సదస్సు




**చట్టం, నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో తేదీ 22.04.2025 ఉదయం 11.00 గంటలకు దేవి ఫంక్షన్ హల్ లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన భూ భారతి చట్టం 2025 పైన రైతు అవగాహన సదస్సు నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా అధికారి శ్రీమతి వల్లూరి క్రాంతి, అదనపు జిల్లా అధికారి శ్రీమతి ఆర్. డి మాధురి, డివిజన్ అధికారి అశోక్ చక్రవర్తి మరియు తహశీల్దారు సి భాస్కర్ పలు అధికారులలు, రైతులు, నాయకులు పాల్గొననున్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**చట్టం, పరకాల :** పరకాల పట్టణంలో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో పరకాల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్ పర్యవేక్షణలో పరకాల జయ టాకీస్,థియేటర్ రోడ్డులో పై అధికారుల ఆదేశానుసారం కార్మికులకు మరియు ప్రజలకు ఎండాకాలం దాహార్తిని తీర్చే సదుద్దేశముతో చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది. పరకాల పరిసర గ్రామాల నుంచి పరకాలలో పనిచేయడం వచ్చిన కార్మికులు ప్రజలు చలివేంద్రంలో ఏర్పాటు చేసిన చల్లని నీరు తాగి దాహార్తిని తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీపతి, బిఎంఎస్ సీనియర్ నాయకుడు అడగాని జనార్దన్ రావు, మందరాజు దుప్పటి రమేష్, దుప్పటి భరత్ కుమార్, బొచ్చు కుమార్, మారేపల్లి సుధాకర్, బట్టు రవి పలువురు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**చట్టం, హనుమకొండ:** హనుమకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను గురించిన వివరాలను నిర్వాహకులు, స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. గత సీజన్లో సన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు వచ్చాయా అని రైతులను కలెక్టర్ అడుగగా వచ్చాయని రైతులు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలను తీర్చే చట్టమే భూ భారతి



**చట్టం, మెదక్ ప్రతినిధి :** రైతుల భూ సమస్యలను తీర్చే చట్టమే భూ భారతి చట్టం అని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ సింధుజ, ఎంపీడీవో ఆనంద్, ఏ డి ఏ పద్మ సంబంధిత అధికారులు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా భూ భారతి చట్టంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సందేశం, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సందేశం, రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు సందేశం రైతులకు వినిపించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు రైతులను ఆకట్టుకున్నాయి. భూ భారతి చట్టం అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని, భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతిలో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని, భూభారతి పై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని చెప్పారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖ దేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ భూభారతి చట్టంపై గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని, వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు..

- 76 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు



**చట్టం, కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లుపేట్ గ్రామానికి చెందిన బాలవ్వ (68) కు అత్యవసరంగా ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డి లో ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు జిజిహెచ్ రక్తనిధి కేంద్రంలో 76 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసినప్పుడే వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, రక్తదానం చేసే వారిలో గుండెపోటు, కొలెస్ట్రాల్,క్యాన్సర్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం చాలా వరకు తక్కువ అని అన్నారు. తలసేమియా చిన్నారుల కోసం,ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రాలకు కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం రక్తదాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,బుక్క రజనిబాలు టెక్నీషియన్ ప్రమోద్ లు పాల్గొనడం జరిగింది.

## కలెక్టర్ సాబ్ అవకతకాలపై స్పందించండి

- విద్యార్థి సంఘాల మొర



**చట్టం, కామారెడ్డి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆవరణ లో గల అంబేద్కర్ విగ్రహానికి పొరుగు సేవల ఉద్యోగ నియామకాల అవినీతిపై విచారణలో జాప్యాన్ని నిరసిస్తూ వినతి పత్రం అందజేత. అవుట్ సోర్సింగ్ నియామకాల అవినీతిపై గత 25 రోజులుగా పోరాటం చేస్తున్న జిల్లా కలెక్టరు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం దారుణమన్నారు.విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బాధిత అభ్యర్థులతో కలిసి కామారెడ్డి మ్యాన్ పవర్ ఏజెన్సీ అక్రమాలపై ఋజువులతో సహా కలెక్టర్ కి 2,3 సార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,విచారణ చేపిస్తామనడం చెప్పడం తప్ప ఎలాంటి న్యాయం జరగడం లేదన్నారు.గత 3 రోజుల క్రితం డీఎంఈ ని కలిసి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,కామారెడ్డి మ్యాన్ పవర్ ఏజెన్సీ కుమ్మక్కు అవినీతిపై వినతి పత్రం ఇస్తూ మాట్లాడినప్పుడు కలెక్టర్ తో కలిసి విచారణ కమీషన్ వేయించి సరియైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పడం జరిగిందన్నారు.నోటిఫికేషన్ వెలువడిన సమయం నుండి మెరిట్ లిస్ట్ పెట్టకముందే జాబ్ ఆర్డర్ కాపీ ఇచ్చిన సమయం వరకు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,వ్యక్తిగత సిబ్బంది మరియు కామారెడ్డి మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వాహకుడు, సిబ్బంది ఫోన్ పే,గూగుల్ పే,ఆన్లైన్ లావాదేవీలపై విచారణ జరిపితే అన్నీ బయటపడతాయన్నారు.అలాగే జాబ్ పొందిన వారి యొక్క ధ్రువపత్రాలను సంబంధిత శాఖ నుండి నేరుగా తెప్పిస్తే అసలు బాగోతం మొత్తం బయటపడుతుందన్నారు.ఇన్ని అవకాశాలు ఉన్ననూ ఇప్పటికీ ఇంకా ఎలాంటి విచారణ జరగడం లేదని తెలిసిందని,ఇలాగే విచారణలో జాప్యం చేస్తే మాత్రం కామారెడ్డి లోని వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లావుడ్య రవి,అరవింద్,సురేష్,సంజయ్,గణేష్,పీర్యా,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లో సమస్యలు లేకుండా చేస్తాం..

- కొత్తగా రెండు గేట్లు...
- రైల్వే నిబంధనను షాప్ యజమానులు పాటించాలి



**చట్టం, కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి రైల్వే స్టేషన్ లో సమస్య లేకుండా చేస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి రైల్వేస్టేషన్ను పరిశీలించారు. రైల్వే డివిజనల్ ఇంజినీర్ శశాంక్తో సమావేశమై మంజూరైన నిధులు, సమస్యలపై చర్చించారు. అనంతరం రైల్వేస్టేషన్లో 'అమృత్ భారత్ పథకం' కింద కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. అమృత్ భారత్ స్కీం కింద పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కొత్తగా రెండు ఆర్వోబీల కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, పాత రైల్వే గేటు వద్ద ఆర్వోబీ నిర్మాణం కోసం సర్వే జరుగుతుందని, మట్టి పరీక్షలకు పంపించామని తెలిపారు. ఆర్వోబీలతో పాటు పాదాచారులు, ద్విచక్ర వాహనదారుల కోసం అండర్ గ్రౌండ్ బ్రిడ్జికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. మున్సిపల్ , రైల్వే శాఖల సమన్వయంతో పనులు చేపడతామని తెలిపారు. పాత రాజంపేట వద్ద ఆర్వోబీ కోసం నేషనల్ హైవే అథారిటీ వారికి ప్రతిపాదనలు పంపిస్తామని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్లో తాగునీరు, టాయిలెట్స్ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్కలేటర్ నిర్మాణం కూడా ఆర్నెల్లలో పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ సమీక్షలోజాయింట్ కలెక్టర్ విక్టర్, రైల్వే అధికారులు, ఆర్డీవో వీణ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో రైతుకు గౌరవం పెరిగింది

- రుణమాఫీ, 5వందల బోనస్‌తో రైతు కుటుంబాల్లో ఆనందం
- కొనుగోళ్లలో అవినీతి లేకుండా డేగ కళ్ళతో పర్యవేక్షణ
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**చట్టం, రామగుండం :** జనగమ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు కు పగడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ప్రస్తుతం నాలుగో సారి కటింగ్లు లేకుండా కొనుగోలు జరుగుతున్నట్టు చెప్పారు. వడ్ల సెంటర్లలో ఇలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు తాను డేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తానని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో కటింగ్ ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందని చెప్పారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క రామగుండం నియోజకవర్గంలోనే అత్యధికంగా బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. నియోజకవర్గంలో జనగామ రైతులు ఎక్కువగా ప్రయోజనం పొందారని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో 108 అర్జీలు: అదనపు కలెక్టర్



**చట్టం, కామారెడ్డి ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ విక్టర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే డిస్పోస్ చేయాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో 108 అర్జీలు వచ్చినట్లు వివరించారు.

## రైతు మహోత్సవానికి తరలి వెళ్లిన రైతులు



**చట్టం, ఇందల్వాయి :** నిజామాబాదు జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున జరుగుతున్న రైతు మహోత్సవ కార్యక్రమానికి ఇందల్వాయి మండల డ్వాక్రా మహిళలు మరియు రైతులు తరలి వెళ్లారు. ఏవో ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులకు ఏ విధమైన ఏ పంట వేయాలో తెలుసుకోవడానికి మన నిజామాబాద్ జిల్లాలో జరుగుతున్న రైతు మహోత్సవ వేదికగా మారిందన్నారు. ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బొక్క గంగాధర్, పూజ్యం రవి కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో ఒకరి మృతి



**చట్టం, రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని బాపూజీ నగర్ కు చెందిన పేరాల ఈశ్వర్ (59) సంవత్సరాలు అనే వ్యక్తి తేదీ 14.4.2025 రోజున రాత్రి రామగుండం రైల్వే స్టేషన్లో ట్రైన్ దిగి తన ఇంటికి వెళ్లడానికి TS22TA2484 గల ఆటో ఎక్కి వస్తుండగా, రాత్రి 11:30 గంటల సమయంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గేట్ వద్దకి రాగానే ఆటో డ్రైవర్ ఎండి ఫజలుద్దీన్ ఆటోని నిర్లక్ష్యంగా అతివేగంగా నడపడం వల్ల ఆటో అదుపుతప్పి డ్రైవర్ సీట్ పక్కన కూర్చున్న ఈశ్వర్ కింద పడడంతో అతడికి తలకు పక్కటెముకులకు తీవ్ర గాయాలు కాగా వెంటనే హాస్పిటల్ కి తరలించగా కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తేదీ 204. 2025 రోజుల రాత్రి 09:15 సమయంలో మరణించినాడని,మృతుడి కొడుకు పేరాల హరీష్ ఫిర్యాదు చేయగా ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టనైనది.

## తాగునీటి కోసం రోడ్ ఎక్కిన ప్రజలు



**చట్టం, లింగంపేట్ :** లింగంపేట మండలంలోని గాంధీ నగర్ గ్రామానికి చెందిన పలువురు మహిళలు సోమవారం ఉదయం తాగునీటి కోసం రోడ్డెక్కారు. గత వారం రోజులుగా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారిపై అరగంట పాటు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. పలుసార్లు అధికారులకు సూచించిన ఇప్పటి వరకు తాగునీరు సరఫరా చేయలేదని తాగునీటి కోసం సమీపంలోని వ్యవసాయ బోరుబావుల వద్దకు వెళ్లాల్సి వస్తుందన్నారు. గాంధీనగర్ కాలనీ వసులురాస్తారోకో చేస్తున్నారని సమాచారం రావడంతో ఎంపీడీవో నరేష్ అక్కడికి చేరుకొని మహిళలతో మాట్లాడి ట్యాంకర్ ను ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను చేశారు. ఇకనుండి తాగినీటి సమస్య తలెత్తకుండా చూస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు.

# ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

- సమర్థవంతమైన పోలీసు వ్యవస్థ
- పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల మొట్ట నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ గ్రామాన్ని పోలీసు అధికారులు, గ్రామ పోలీసు అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని అన్నారు. ఏ.ఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను గ్రామాలను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని, తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. యువత మారకద్రవ్యాలు, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతున్నదని, దీనివల్ల దేశ అభివృద్ధి, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి సేవించే స్థాయికి గంజాయి విక్రయాలు పెరిగాయని అందువల్ల క్షేత్రస్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని , ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని, అలాగే టెక్నాలజీ వినియోగం ను. రైటర్స్ , సి సి టి ఎన్ ఎస్ రిసెప్షన్, సిడిఓ ఎస్ కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని, ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదంను SHO స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తంలో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు. సోషల్ మీడియాలో ఎల్లపుడూ నిఘా ఉంచాలని, గ్రామాలలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు. మహిళలపై జరిగే నేరాలు, వేధింపుల పై అలసత్వం వద్దని, అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్/గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలియజేసారు. ప్రజలక సైబర్ క్రైమ్ ఫ్రాడ్ ల మీద అవగాహన కల్పించి వాటి బారిన పడకుండా చూడాలని తెలియ జేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ చేయాలి. బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ నియంత్రణ కోసం తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలి. ట్రాఫిక్ నియంత్రణ పై మరియు రోడ్డు ప్రమాదాలపై మరియు రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఇందులో భాగంగానే ఇటీవల ట్రాఫిక్ నియత్రాణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేయటం జరిగింది. వాటిని సమర్థవంతంగా వినియోగించాలి. రాత్రి వేళల్లో హోటళ్లలో డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే మంగళవారం రోజు రాత్రి డాబా లాపై ఆకస్మిక తనిఖీ నిర్వహించటం జరిగింది. చేపట్టిన ప్రతి ప్రోగ్రాం అనగా పోలీస్ అక్క, నారి శక్తి, ప్రజావాణి కార్యక్రమాలను పోలీస్ స్టేషన్ పరిధిలో సీనియర్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలియజేసారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి, ఏ.ఎస్పీ లు అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు అజయ్, నైలు, గోపినాథ్, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, సమ్మయ్య, ఆర్ఐ రామ్ నిరంజన్ రావ్, రమేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ లు, ప్రొబేషనరీ ఎస్ఐ లు, డీసీఆర్బి ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబాన్ని పరామర్శించిన సోదా రామకృష్ణ



**చట్టం, పరకాల:** పరకాల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల అన్న స్వామి అన్న పసుల సాంబయ్య సోమవారం రోజున అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటి సభ్యులు, మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, ఏకు రాజు, నాయకులు కొయ్యడ చందర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**చట్టం, పరకాల :** ఈ నెల బిఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సరాల రజతోత్సవ వాల్ పోస్టర్ ను 8వ వార్డ్ లో పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అదేశానుసారం 8వ వార్డ్ మాజీ కౌన్సిలర్ అడప రాముమరియు వార్డ్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించి,సభ్యులతో ప్రతి ఇంటింటా అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ అధ్యక్షుడు అడప రఘుపతి ,జనగాం సంతోష్,నల్లెళ్ళ ప్రశాంత్,అడప బిక్షపతి,ల్యాండే రాజు,నేరెళ్ల రాకేష్,పకిడే రాజు,పేరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖైంసా పట్టణాన్ని సందర్శించిన కలెక్టర్



**చట్టం, ఖైంసా :** నిర్మల్ జిల్లా కలెక్టర్ ఐన అభిలాష అభినవ్ ఖైంసా పట్టణానికి సోమవారం రావడం జరిగినది. ఆర్డిఓ కార్యాలయం లో రైస్ మిల్లర్ల తో సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా లో పెండింగులో ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బకాయిలని వెంటనే చెల్లించాలని కోరారు. గతం లో రైస్ మిల్లర్లు ప్రాసెసింగ్ కి తీసుకున్న ధాన్యం నకు సంబందించిన బకాయిలు చెల్లించక పోవడాని గుర్తు చెసారు. రైస్ మిల్లర్లు వారిగా పెండింగ్ లో ఉన్న చెల్లించని బాకాయిలని వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ అభినవ్ అభిలాష కోరారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**చట్టం, పరకాల :** ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల పట్టణ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ నిధులు,నీరు,నియామకాల్లో అనే నినాదలతో 25 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు.తెలంగాణ సాధన కోసం బీఆర్ఆఎస్ పుట్టిందని అన్నారు.పార్టీ ఏర్పాటు నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేసిందని రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ పోరాడారని గుర్తుచేశారు.పరకాల పట్టణం నుండి సభకు నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## శతాధిక వృద్ధుడు మృతి



చట్టం, రాజాపేట : యాదాద్రి భువనగిరి జిల్లా రా జాపేట మండలం సింగారం గ్రామానికి చెందిన వంగరి భూమయ్య (105) అనే వయోవృద్ధుడు అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఆయన గ్రామంలోనే కురు వృద్ధుడు. భూమయ్యకు 6ఎకరాల భూమి ఉండగా కొంతకాలం వరకు వ్యవసాయం పను లు నిర్వహించారు. ఆయ నకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. 20 సంవత్సరాల క్రితం క్రితం తన చిన్న కుమారుడు నాధం ఆయన భార్య అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ఒక కుమార్తె ఉంది. భూమయ్య భార్య లక్ష్మి ఐదేళ్ల క్రితం పక్షవాతానికి గురై మంచాని కే పరిమితమవడం తో ఆయనే సేవలందించాడు. అనారోగ్య సమస్యల తో రెండేళ్ల క్రితం ఆమె మృతి చెందింది. అప్పటి నుంచి పెద్ద కుమారుడు లక్ష్మీనారాయణ వద్దే ఉంటున్నాడు. నిన్న మొన్నటి వరకు ఆయన పనులు ఆయనే చేసుకుని ఆరోగ్యంగా ఉన్నాడు. రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురై సోమవారం మృతి చెందాడు. ఆయనకు కుమారు లు, కుమార్తెలు, మనవళ్లు, మనవరాళ్లు అందరూ కలిపి 100 మంది వ రకు ఉంటారు. భూమయ్య మృతిపట్ల గ్రామస్థులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలోనే కురువృద్ధుడని, ఆరోగ్యంగా ఉంటూ ఆప్యాయంగా అందరినీ పలుకరించేదని గ్రామస్థులు తెలిపారు.

## బెట్టింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్ట్




**చట్టం, హుజూర్‌నగర్ :** ఐపీఎల్ మ్యా చ్ బెట్టింగ్‌కు పాల్పడిన పలువురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ చరమందరాజు తెలిపారు. సూర్యాపేట జి ల్లా హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం లో సోమవారం ని ర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను సీఐ వెల్లడించారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెంది న పాన్‌షాప్ యజమాని షేక్ ఖలీముద్దీన్ అలియాస్ హలీమ్, షేక్ ఆయూబ్, తిరుమలశెట్టి రామ్మోహన్‌రావు, సామల నర్సింహారెడ్డి, హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామానికి చెందిన పొట్టెపంగు కోటయ్య, విజయవాడలోని ఊర్మిళనగర్‌కు చెందిన పొట్టి కోటయ్య, మేళ్లచెరు వు మండలం నల్లబండగూడెంకు చెందిన తొడేటి గోపీకృష్ణ, గరిడేపల్లి మండలం రాయినిగూడెంకు చెందిన వాడపల్లి న ర్సింహారావు సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు వారి సెల్‌ఫోన్లలో పలు బెట్టింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఆ యాప్‌ల ద్వారా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్, ఇంటర్నేషనల్ లెవల్‌లో జరిగే ఆటలపై బాల్ టూ బాల్, పవర్ ప్లే, మ్యాచ్ మొత్తానికి, బ్యాట్ మెన్ ఎంత రన్స్, ఎంత చేస్తాడని ఆన్‌లైన్ లో బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. వీరందరూ ఉమ్మడిగా బెట్టింగ్‌కు పాల్పడుతూ వ చ్చిన లాభాన్ని పంచుకుంటున్నారు. ఈ సంఘటనపై ఆదివా రం మధ్యాహ్నం పంజాబ్ కింగ్స్ 11, రాయల్ ఛాలెంజర్స్ బెం గుళూరు ఐపీఎల్ మ్యాచ్‌కు బెట్టింగ్ పెట్టాలని వీరందరూ పట్టణంలోని నల్లగొండ పాన్‌షాప్ వద్దకు చేరుకుని తొడేటి గోపికృష్ణ, రామ్మోహన్‌రావు, వాడపల్లి నర్సింహారావులకు సెల్‌ఫోన్లలో బెట్టింగ్ పెట్టడం రానందున వారు కోటయ్యకు డ బ్బులు ఇచ్చి అతని ఐడీ ద్వారా బెట్టింగ్ పెట్టారు. వీరందరూ ఆన్‌లైన్‌లో బెట్టింగ్ కాస్తున్నారు. విశ్వసనీయ సమచాచారం మేరకు పోలీసులు వారందరినీ పట్టుకున్నారు. వీరిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి సోమవారం రిమాండ్ చే సినట్లు సీఐ చరమందరాజు తెలిపారు. వారి వద్ద నుంచి సె ల్‌ఫోన్లు, 3,400నగదు, బెట్టింగ్‌యా ప్‌లో ఉన్న రూ.66,067 రూపాయలను ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు. యువకులు డ బ్బులు సులువుగా సంపాదించాలనే ఆశతో చెడు వ్యసనాల కు బానిసై బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సీఐ తెలిపారు.

## సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సైకి ఘన సన్మానం




**చట్టం, రామగుండం :** సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులతో రామగుండం ఎస్సై జి సంధ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక దళ్ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ సేవా సంస్థను ఏర్పాటు చేశామని, తద్వారా నిరుపేదలకు విద్యా, వైద్యం ఉపాధి మొదలైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా విపత్కర సమయంలో తమ సేవలు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళలను చైతన్యం చేసే దిశగా, చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండం పరిధిలోని యువత మద్యం, మత్తు పానీయాలకు అలవాటు పడి పెడదోవ పడుతున్నారని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో యువతకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోరే మీలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల విషయంలో పోలీసు వారితో సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యుడు గూడూరి లవర్ కుమార్, రామగుండం ప్రెస్ క్లబ్ నిర్వాకులు పర్కాల లక్ష్మీనారాయణ, డాక్టర్ నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఫలితాలే జీవితం కాదు.. మీలోని శక్తే నిజమైన విజయం

- మోటివేషన్ స్పీకర్ లైఫ్ కోచ్ వాడేకర్ లక్ష్మణ్



**చట్టం, భైంసా :** ఇంటర్మీడియట్ ఫలితాల వేళ... కొంతమంది ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. మరికొంతమంది భయంతో, ఆందోళనతో గడుపుతున్నారు. ఇదే సమయంలో ఒక విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలి - ఫలితాలు మన జీవితం నిర్ణయించవు. మన ఆత్మవిశ్వాసం, మన కృషి, మన లక్ష్య నిబద్ధతే మన భవితవ్యాన్ని నిర్మిస్తుంది. ఈ రోజు మార్కులు తక్కువ వచ్చాయన్న బాధలో కొందరు తీవ్రమైన ఆలోచనల్లో పడతున్నారు. సుసైడ్ లాంటి ఆలోచనలు కలుగుతున్నవారు ఒక్క క్షణం ఆలోచించండి - మీరు పొందిన మార్కులు అనేవి ఒక చిన్న పరీక్షలో వచ్చిన ఫలితాలు మాత్రమే. జీవితమంటే కేవలం ఒకే పరీక్ష కాదు. ఇది లక్షల అవకాశాల ప్రయాణం. తక్కువ మార్కులు వచ్చినవారు ఓటమిపాలైనవాళ్లు కాదు. మీరు ఇప్పుడే ఓడిపోలేదు. ఓడిపోవడం అంటే ప్రయత్నించకపోవడం. మీరు ప్రయత్నించారు, కష్టపడ్డారు - అది సాక్షాత్తూ ఓ గొప్ప విజయం. మీ భవిష్యత్తును మీ స్కిల్స్, మీ టాలెంట్, మీ ఆత్మవిశ్వాసం తీర్మానిస్తాయి. కమ్యూనికేషన్, క్రియేటివిటీ, లీడర్షిప్, టీమ్ వర్క్, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి నైపుణ్యాలు మీ కెరీర్‌కు బలంగా నిలుస్తాయి. ఈ రోజు ఫలితాలు వచ్చి మనసు కుంగిపోతే... మీరు ఒంటరిని కాదు. మీతోపాటు ఎంతో మంది ఉన్నారు. తల్లిదండ్రులు, గురువులు, మిత్రులు - వీరి ప్రేమ మీతో ఉంది. జీవితం ఎదో ఒక ఫలితంతో పూర్తవదూ. ఇది కేవలం తొలి మెట్టు మాత్రమే. నా సందేశం ప్రతి విద్యార్థికి - మీరు ఒక గొప్ప ప్రయాణంలో ఉన్నారు. ఒక్క పరీక్షలో తడబడినంత మాత్రాన మీరు జీవితాన్ని ఓడిపోయారు అనుకోవద్దు. జీవితం అంటే పరీక్షలు కాదు - పరీక్షల్లో తట్టుకుని నిలిచే ధైర్యమే జీవితం. తలవంచకండి - తలెత్తుకుని ముందుకు సాగండి. మీరు మీ జీవితంలో ఏదో ఒకరోజు గొప్ప విజేతగా నిలుస్తారు.

**వాడేకర్ లక్ష్మణ్, మోటివేషన్ స్పీకర్ | లైఫ్ కోచ్, ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, 9490141824**

## షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధం



**చట్టం, కేతేపల్లి :** హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై షార్ట్‌సర్క్యూట్ తో ఓ కారు దగ్ధంకాగా, అం దులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు ప్ర మాదం నుంచి త్రుటితో తప్పించుకున్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ వద్ద ఈ సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రం గారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకట్రావు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఆయన భార్యతో కలిసి రెనాల్ట్ క్విడ్ కారులో సోమవారం విజయవాడకు ఉదయం బయలుదేరారు. ఉదయం 7గంటల ప్రాంతంలో కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ గ్రామానికి చేరుకునే సమయానికి కారు ఏసీలో నుంచి పొగ వచ్చింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు కారును రోడ్డు పక్కకు నిలిపి కిందకు దిగి కారును పరిశీలించారు. అప్పటికే పొగ దట్టంగా కమ్ముకుని మంటలు ఎగిశాయి. కారు అద్దాలు మూసి ఉండటం, మంటలు పెరగడంతో కారు లోపల పీడనం అధికమై భారీ శబ్దంతో కారు అద్దా లు పగిలాయి. దీంతో వెంకట్రావు దంపతులు భయాందోళనతో దూరంగా పరుగెత్తారు. భారీ శబ్దాని కి పరిసరాల్లోని వారంతా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న నకిరేకల్ అ గ్నిమాపక కేంద్రం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు కేతేపల్లి ఎస్ఐ ఏ.శివతేజగౌడ్ తెలిపారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**చట్టం, పరకాల:** ఈనెల 27న హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు పరకాల పెద్ద ఎత్తున తరలివెల్లి విజయవంతం చేయాలని మున్సిపల్ 6 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ దామెర మొగిలి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బహిరంగ సభసందర్భంగా నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు.

## భూ భారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం

- ఆర్డీవో మన్నె ప్రభాకర్




**చట్టం, లింగంపేట్ :** భూభారతి చట్టం తీసుకురావడంవల్ల రైతుల, సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయన్నారు ఎన్నో ఏళ్లుగా ఉన్న రైతు సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చిందని ఎల్లారెడ్డి ఆర్ డి ఓ మన్నె ప్రభాకర్ రైతులకు సూచించారు. సోమవారం లింగంపేట మండలంలోని పోల్కంపేట్ పరుమళ్ళ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. పోల్కంపేట్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా భూ సమస్యలతో సతమతమవుతున్న పేద రైతులకు అన్ని వర్గాల రైతులకు న్యాయం చేసేందుకు భూభారతి ద్వారా రెవెన్యూ సదస్సులను నిర్వహించి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్విని చేసుకొని రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోల్కంపేట్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 165దరఖాస్తులు, అలాగే ఫర్మల్ల భూభారతి రెవెన్యూ సదస్సులో 173 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ప్రధానంగా అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలని పలువూరు రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. భూభారతి కార్యక్రమంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్ ఎమ్మార్వో సురేష్ డిప్యూటీ తహసిల్దార్ రామ్ దాస్ అటవీ శాఖ రేంజ్ అధికారి ఓంకార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కార్యదర్శి అశ్వఖ్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**చట్టం, సంస్థాననారాయణపురం:** భర్త, అత్తమామల వేధింపులు తాళలేక ఓ వివాహిత నీటిసంపులో పడి మృతి చెం దింది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థానారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... సంస్థానారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన జంజనం మల్లికార్జునకు ఆంధ్రప్రదేశకు చెందిన నాగమణి (25)తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. ఆంధ్రప్రదేశలోని మంగళగిరిలో స్వర్ణకారుడిగా భార్యాభర్తలు జీవనం సాగిస్తున్నారు. మల్లికార్జున తల్లిదండ్రులు పుట్టపాక గ్రామంలోనే నివాసముంటున్నా రు. నాగమణికి సంతానం కలగలేదని కొంతకాలంగా భార్యాభర్తల మ ధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. స్వగ్రామం పుట్టపాకలో నూత న ఇల్లును నిర్మిస్తుండటంతో ఇటీవల గ్రామానికి వచ్చారు. సంతానం లే దని అత్తమామలు, భర్త వేధింపులకు గురిచేయడంతో మనస్థాపం చెం దిన నాగమణి సోమవారం ఉదయం నీటి సంపులో దూకి మృతి చెం దింది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగన తెలిపారు.

## పత్తి లోడు లారీపై పిడుగు : వాహనం దగ్ధం



**చట్టం, నేరేడుచర్ల:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో పిడుగుపాటుకు పత్తి లోడు లారీ దగ్ధమైంది. ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసి పలు చోట్ల పిడుగులు పడ్డాయి. అదే సమయంలో నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్దకు రాగానే పిడుగు పడడంతో లారీ పూర్తిగా కాలిపోయింది. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం చింతపల్లిలోని కవిత కాటన ఇండస్ట్రీస్ నుంచి రూ. 40లక్షల విలువైన 24 టన్నుల పత్తిని లారీలో లోడు చేసుకుని తమిళనాడు రాష్ట్రంలోని కోవైపట్టిలోని మహావిష్ణు స్పిన్నింగ్ మిల్లుకు తరలిస్తుండగా మార్గమధ్యలో చిల్లేపల్లి వద్ద పిడుగుపాటుకు దగ్ధమైంది. ఈలారీ విలువ రూ. 40లక్షలు ఉంటుందని తెలిసింది. రాత్రి 11.30 గంటల సమయంలో లారీ నుంచి వెనుక వస్తున్న వాహనదారులు డ్రైవర్‌కు విషయం చెప్పడంతో పక్కకు ఆపి చూడగా మంటలు అప్పటికే పూర్తిస్థాయిలో అలుముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మిర్యాలగూడ నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే యత్నం చేశారు. వర్షం కురుస్తున్నా, అగ్నిమాపక సిబ్బంది నీటిని చిల్లినా మంటలు ఆరలేదు. ఆదివారం సాయంత్రం వరకు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను ఆర్పేందుకు యత్నించారు. ఎక్స్‌కవేటర్ సాయంతో పత్తిని తిరగేస్తూ మంటలను పూర్తిస్థాయిలో అదుపులోకి తెచ్చి చల్లారుస్తున్నారు. రహదారిపైనే పత్తి ఉండడంతో పొగలు వస్తూనే ఉన్నాయి. సోమవారం రాత్రి వరకు అగ్నిమాపక సిబ్బందితో పాటు చిల్లేపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా నిరంతరాయంగా వాటర్ ట్యాంకర్ సాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. లారీ డ్రైవర్ రాజురమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కార్మికులకు పనిగంటల పెంపు



**చట్టం, సిరిసిల్ల:** దేశంలో బీజేపీపాలిత రాష్ట్రాల్లో కార్మికులకు పనిగంటల పెంపు, లేబర్‌కోడ్‌లతో కార్మికులను బానిసలు మార్చేందుకు కుట్రలు పన్నుతుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు అన్నారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవనంలో సోమవారం మేడే సందర్భంగా సీపీఎం అధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను సీపీఎం నాయకులతో కలిసి రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేస్తు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకరావటమే కాకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ విధానాలపై కార్మికుల ఉద్యమాలను చేపట్టాలని మేడే సందర్భంగా అంతర్జాతీయ శ్రామిక దినోత్సవాన్ని గ్రామాలతో పాటు అన్ని వార్డులల్లో ఎర్రజెండాలను ఎగుర వేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాల సవరణ ద్వారా కార్మికులను యజమానులకు పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. కార్మిక చట్టాలను సవరణ చేస్తే 8 గంటల స్థానంలో 12 గంటల పనిదినాలు అమలు అవుతాయని అన్నారు కార్మికులపై పని గంటలు పెంచి పెట్టుబడిదారులకు ఆదాయాన్ని సమకూర్చడానికి కేంద్ర మే లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నదని విమర్శించారు. కార్మికవర్గం కార్మిక చట్టాల సవరణపై తిరగబడకపోతే కార్మికులు యజమానులు పెట్టుబడిదారులకు బానిసలుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. మే 1న అంతర్జాతీయ కార్మిక కష్ట జీవుల దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి. జవ్వాజి విమల, కోడం రమణ మల్లారపు అరుణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య అన్నల్దాస్ గణేష్ సూరం పద్మ రమేష్ చంద్ర వివిధ ప్రజా సంఘాల నాయకులు రామంచ అశోక్ సిరిమల్లె సత్యం. కుమ్మరి కుంట కిషన్,నరేందర్ ఎస్ రాములు దినకర్ నక్క దేవదాస్ సురేష్ కమలాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు టెక్నాలజీ ఉపయోగించుకోవాలి



**చట్టం, గంభీరావుపేట:** మారుతున్న ప్రపం చానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకుని విద్యార్థులు అభివృద్ధి చెందాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సెమినార్‌లో భాగంగా జనరేటివ్ ఏఐపై జాతీయ సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ వి బాలకృష్ణారెడ్డి మాట్లాడారు. ఎన్ఈపీకి అనుగుణంగా ఐసిటీలో ఏ1 టెక్నాలజీని ఉపయోగించుకుని మారుమూల గ్రామాలలోని కళాశాలలను పట్టణ కళాశాలల ధీటుగా అభివృద్ధి చేయవచ్చన్నారు. ఎలమంచి ప్రాజెక్ట్ హ్యాండ్లింగ్ గురించి ఐడియా జనరేషన్ రీసెర్చ్ మెథడాలజీ ఏఐ ద్వారా భవిష్యత్‌కు తగిన విద్యార్థులను తయారు చేయవచ్చని అన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు పరిశోధన నైతిక విలువలతో పాటు జ్ఞానం పెంపొందించుకోవచ్చని అన్నారు. డాక్టర్ కల్యాణి మాట్లాడు తూ విద్యార్థులు లిటరేచర్ రివ్యూ రీసెర్చ్ మెథడాలజీలో ఎలా చేయాలో వివరించారు. డాక్టర్ స్వాతి లాంగ్వేంజ్ ఏఐ టూల్స్ గురించి వివరించారు. హాంట్ మెట్రిక్ సీఈవో అయూబ్ షేక్ పిల్లల అసైన్‌మెంట్, అంటెండెన్స్, ఎక్సర్‌సైజ్, వాల్యూయేషన్ ఏఐ టూల్స్ ఉపయోగించి ఎలా చేయాలో వివరించారు. సెమినార్ అర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శ్రావణ్‌కుమార్, వివిధ కళాశాలల పరిశోధకులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు తీసుకొస్తా



**చట్టం, వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఇందుకోసం ఈ ఏడాది కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని, హెల్త్ కార్డులు పనిచేయడం లేదని, డబుల్ బెడ్రూం ఇల్లు కలగానే మారాయన్నారు. ఈ సారి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. కొంతమంది జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బ్లాక్ మెయిలింగ్ యూట్యూబర్లతో జర్నలిజానికి చెడ్డ పేరు వస్తోందన్నారు. జర్నలిస్టు సంఘాలు, ప్రెస్‌క్లబ్ నిర్వాహకులు ఈ విషయంలో కఠినంగా ఉండాలని కోరారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే యూట్యూబ్ ఛానళ్లను ఖచ్చితంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో త్వరలోనే సైనిక్ స్కూల్ ఏర్పాటు అయ్యేందుకు కృషిచేస్తానని అన్నారు. వేములవాడ ప్రెస్‌క్లబ్ భవనానికి గతంలో పది లక్షల రూపాయలు కేటాయించానని, త్వరలో మరిన్ని నిధులు కేటాయిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

**చట్టం, మిర్యాలగూడ:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో జరిగిన పార్టీ నియోజకవర్గ స్థాయి జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారీ దేశాలు విదేశీ మార్కెట్ల కోసం తమలో తామే కలహించుకుంటూ తీవ్రమైన సంక్షోభంలో కూరుకపోతున్నాయన్నారు. ప్రపంచ జనాభాలో 25 శాతం మంది ప్రజలు ఎరజెండా నీడన సంఘటితమౌతున్నారని అన్నారు. నరేంద్రమోదీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరించాల్సింది మరిచి కొత్త సమస్యలను ప్రజలపై రుద్దుతున్నారన్నారు. వక్ఫ్ చట్టం, డీలిమిటేషన్, జమిలి ఎన్నికల లాంటివి తెరపైకి తెచ్చి ప్రజల్లో ఐక్యతను దెబ్బతీసేవిధంగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం భారత ప్రజలకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు సైతం విఘాతం కలిగిస్తున్నారని అన్నారు. 500 రోజులు పాలన పూర్తిచేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 సంక్షేమ పథకాలను అమలు చేస్తామని నేటి వరకు అందులో సగం కూడా అమలు అమలు చేయలేదన్నారు.. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్‌చంద్ర, గాదె పద్మ, మూడావత్ రవినాయక్, మల్లుగౌతంరెడ్డి, భవాండ్ల పాండు, శశిదర్‌రెడ్డి, వినోద్‌నాయక్, రొండి శ్రీనివాస్, రెమిడాల పరుశరాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గ్రామంలో పలు అభివృద్ధి పనులు



**చట్టం, రామగుండం :** రామగుండం ఏరియా 1 సి.యాస్. ఆర్ నిధులతో జనగామ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిచడం జరిగింది. ఇట్టి ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్ హాజరు అయి వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో సింగరేణి ఉద్యోగుల కాలనీలలో నిటి సమస్య తొలగించుటకు శాశ్వత పరిష్కార మార్గం కోసం సుమారు 25 కోట్ల వ్యయంతో "ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్" పనులను చేపట్టి నిర్మాణ దశలో ఉన్నవని ఇది మరి కొద్ది నెలలలో పూర్తి చేసుకొని ప్రారంభించుకోవటం జరుగుతుందని అన్నారు. తద్వారా సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు ప్రతి ఇంటికి సురక్షిత నీటిని అందించటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సింగరేణి లోనే మెదటిసారిగా అతిపెద్ద "ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్" ను గోదావరిఖనిలో నిర్మించటం గొప్ప విషయమని ఇందుకుగాను సింగరేణి యాజమాన్యాన్ని అభినందించారు. ఇది పూర్తి అయితే అర్జీ.1,2,3 సెంటినరి కాలని వరకు ఉన్న సింగరేణి కాలనిలకు సురక్షిత మంచి నీటిని అందించటం జరిగుతుందని తెలిపారు. అదే విధంగా గోదావరిఖనితో పాటు చుట్టూ ఉన్న గ్రామల అభివృద్దే ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలని చేపట్టటం జరుగుతుందని ఇందులో భాగంగా జనగామ గ్రామంలో సింగరేణి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలని ప్రారంభించు కోవటం జరిగినదని తెలిపారు. సింగరేణి ప్రాభావిత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా సుమారు రూ.15 లక్షల సింగరేణి నిధులతో దోభి ఘాట్, శౌచాలయం, వాటర్ ట్యాంక్, రెస్ట్ షెల్టర్ మరియు బోర్‌వెల్ శిలపలకం ద్వారా ప్రారంభించటం జరిగింది. సింగరేణి నిధుల వినియోగం ద్వారా గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే నిజమైన రాష్ట్ర అభివృద్ధి. సింగరేణి వంటి ప్రభుత్వరంగ సంస్థలు తమ సామాజిక బాధ్యతలలో భాగంగా గ్రామాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయం," అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. గ్రామస్తులు ఈ అభివృద్ధి పనులను హర్షాతిరేకాలతో స్వాగతించారు. ఇట్టి సదుపాయాల వల్ల మహిళలకు, దినసరి కూలీలకు, చిన్నారులకు ఎంతో ఉపశమనం కలగనుందని వారు తెలిపారు. తర్వాత సింగరేణి సి.ఎస్.ఆర్ నిదులతో సుమారు రూ.15 లక్షలతో ఐ.కే.పి సెంటర్ ను ఏర్పాటు చేయటం జరిగింది. దానిని ప్రరంభించుకోవటం జరిగింది. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసి గ్రామాలను పట్టణాలకు దీటుగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, డిజీ.ఎం పర్సనల్ డి. కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, డి.జిఎం ఫారెస్ట్ కర్ణ, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, డి.వైఎస్.సి సివిల్ వసంత్ కుమార్, నాయకులు మహంకాళీ స్వామీ, ముస్తఫా, పొలసాని శ్రీనివాస్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, జనగామ శివ, జనగామ సాయిల్, నారయణ, శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **విద్యావంతులే మోసపోతున్నారు**
- **జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



**చట్టం, లింగంపేట్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. సోమవారం సాయంత్రం లింగంపేట్ పోలీస్ స్టేషన్ను అయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరు క్రైమ్ సంబంధించినటువంటి రికార్డులు పరిశీలించారు. విధులు సక్రమంగా నిర్వహించాలని పోలీసులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని సిబ్బందికి సూచించారు. బాధ్యతతో పని చేయాలన్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. కామారెడ్డి జిల్లాలో నేరాల సంఖ్య కచ్చితంగా తగ్గించేందుకు అందరు సహకారము అవసరమన్నారు. ఆన్లైన్ గేమ్ బెట్టింగ్ యాపిల్లో విద్యావంతులే ఆన్లైన్ గేమ్ లో బెట్టింగులు అధిక శాతం మోసపోతున్నారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. విద్యావంతులు ఆన్లైన్ గేమ్ లో విస్మయానికి గుర్తిస్తుందన్నారు. జిల్లాలో కల్తీకల్లు గంజాయి మత్తు పదార్థాలు నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు . నసుల్లాబాద్ మండలంలో కల్తీకల్లు సేవించి పలువురు అవస్థకు గురయ్యారన్నారు. నిర్వాహకులపై కేసు నమోదు చేశామన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా కల్తీకల్లు విక్రయంపై గట్టి నిఘ ఏర్పాటు చేశామన్నారు. మండల కేంద్రాల్లో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్నామని గతంలో కంటే రోడ్డు ప్రమాదల సంఖ్య పెరిగిందన్నారు. ఆరు నెలల వ్యవధిలో 70 మంది మృత్యువాత పడ్డారన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. అతివేగమే మద్యం సేవించి వాహనాలు అతివేగంతో నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు ఇప్పటికే జాతీయ రహదారులు తోపాటు ఇతర రహదారుల లో రాత్రి వేళలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వారిచేత గ్రామాల్లో కళాజాత ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. పోలీస్ స్టేషన్ పనితీరు పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈయన వెంట ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు, లింగంపేట ఎస్సై వెంకట్రావు ఏఎస్ఐ ప్రకాష్ పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- **చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం**
- **పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి**



**చట్టం, నడికూడ:** హనుమకొండ జిల్లా నడికూడ మండల లోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ద్వితీయ వార్షికోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పిఆర్టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, శ్రీ సాయి ట్రస్ట్ అధ్యక్షులు వేముల ప్రభావతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మందల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని అన్నారు మాజీ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని వసతులు కల్పించబడి ప్రైవేట్ పాఠశాలకు దీటుగా రూపొందించబడిందని, తల్లిదండ్రులు అందరూ ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని అన్నారు. వేముల ప్రభావతి మాట్లాడుతూ శ్రీ సాయి ట్రస్ట్ ద్వారా చర్లపల్లి పాఠశాలకు మా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన అతిథులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను, గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ,పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్, పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి,నందిపాటి సంధ్య,రమేష్, ఆయాలు సరోజన, రమ, సుశీల, అరుణ, మరియు విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోరి తెచ్చుకున్న తెలంగాణలో కొందరికే ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి..**

మూడో దశలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలకు తోడు రూ.9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చామని, జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తామని భట్టి వెల్లడించారు.

**మరో నాలెడ్జ్ సిటీతో 5 లక్షల మందికి లబ్ధి**

నాటి ప్రధాని రాజీవ్ గాంధీ దూరదృష్టితో దేశంలో ఐటీ విప్లవానికి నాంది పలికితే, హైదరాబాద్‌లో అప్పటి కాంగ్రెస్ సీఎం నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి హైటెక్ సిటీకి పునాదులు వేశారని భట్టి గుర్తు చేశారు. కాగా, ఐదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించేలా మరో నాలెడ్జి సిటీ ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని తెలిపారు. కాగా, జాబ్‌మేళాలో 97 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా 5,827 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 2,325 మందిని ఎంపిక చేసి, కొందరికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేంరాజు పాల్గొన్నారు.

## మజ్లిస్ చేతిలో కీలు బొమ్మలు

**మొదటిపేజీ తరువాయి..**

ఐదు దశాబ్దాలుగా ఒవైసీ కుటుంబం పాత నగరంలో అధికారంలో ఉన్నా.. ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం మెరుగుపడలేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం కార్పొరేటర్లు అసదుద్దీన్ కుటుంబానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

**వక్ఫ్ ఆస్తులను వెల్లడించే దమ్ముందా?**

సీఎం రేవంత్‌రెడ్డికి పాతబస్తీలో వక్ఫ్ ఆస్తులపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా..? అని ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. సంగారెడ్డి శివారులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో కొత్తగా తీసుకొచ్చిన రెవెన్యూ చట్టంలో వక్ఫ్ ఆస్తులెన్ని ఉన్నాయో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు దేశానికే ప్రమాదకరంగా మారిందని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ విమర్శించారు. సోమవారం నిజామాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ బోర్డు పేద ముస్లింల కోసం పని చేయడం లేదన్నారు. వక్ఫ్ ఆస్తులను ఒవైసీ ఒక్కడే కాకుండా కాంగ్రెస్‌లో ఉన్న పెద్ద ముస్లింలు కూడా మింగుతున్నారని ఆరోపించారు. వక్ఫ్ ఆదాయం పెంచే విధంగా కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నామని తెలిపారు.

## ఇందూరులో వ్యవసాయ వర్సిటీ!

**మొదటిపేజీ తరువాయి..**

ఈ నెల రాష్ట్రంలో 3.1 కోట్ల మందికి సన్న బియ్యాన్ని పంపిణీ చేశామన్నారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిజాం నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టుతో నిజామాబాద్ జిల్లా సస్యశ్యామలంగా మారిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాక నిజాం నవాబు ఏపీలోని గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల నుంచి రైతులను ఇక్కడికి రప్పించారని పేర్కొన్నారు. ఆ రైతులే మనకు పంటలు పండించే విధానాన్ని నేర్పారన్నారని వివరించారు. రైతులు ఓట్లు వేసినందు వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఇది ప్రజల, రైతుల ప్రభుత్వం అని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 సీట్లకు పైగా గెలుస్తుందన్నారు.

# 30 వరకు ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ పూర్తి చేయాలి

- **మే రెండో తేదీన అర్హుల జాబితా ప్రదర్శన**
- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**చట్టం, హనుమకొండ:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ అధికారులు ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి ఎంపిక చేసే లబ్ధిదారులలో మహిళలు పేర్లను మాత్రమే అర్హులు జాబితాలో పెట్టాలని, వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వెరిఫికేషన్ అధికారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారం అందిస్తున్నట్లుగానే అర్బన్ ప్రాంతంలో వెరిఫికేషన్ అధికారులకు వార్డ్ ఆఫీసర్లు తోడ్పాటు అందించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం మే రెండవ తేదీన అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ వార్డులలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. హనుమకొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టులు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్ 1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్ 2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్ 3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్ మున్సిపల్ పరిధిలోని డివిజన్ల వెరిఫికేషన్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, జిల్లాలోని ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దారులు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com